ANNIVERSARY CELEBRATIONS 3rd ANNIVERSARY
సూర్య జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




భారతదేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి ఎవరో తెలుసా..?

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 01 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 335/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## సమష్టిగా ప్రయత్నించాం..
# మార్పు సాధించాం..!!

- ఈ ఏడాదిపై మోదీ పోస్టు..2024లో అనేక విజయాలు అందుకున్నాం..
- 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం
- ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులు



మరికొన్ని గంటల్లో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నాం. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

## ఏపీలో పలువురు ఐఏఎస్...
# అధికారులకు పదోన్నతి

### 2000 బ్యాచ్‌కి చెందిన ఈ ఇద్దరు అధికారులకు ముఖ్య కార్యదర్శి హోదా కల్పిస్తూ ఆదేశాలు జారీ

- పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్యకార్యదర్శిగా సురేష్ కుమార్‌ను రీడిజిగ్నేట్ చేస్తూ ఉత్తర్వులు
- సాల్మన్ ఆరోక్యరాజ్ ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు
- 2009 బ్యాచ్‌కు చెందిన కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్‌లకు కార్యదర్శి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ
- ప్రస్తుతం సీఎంవోలో సహాయ కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రాకు అక్కడే సీఎంవో కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు
- వీరపాండ్యన్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా కొనసాగనున్నారు..


**అమరావతి :** సీనియర్ ఐఏఎస్ అధికారులు సురేష్‌కుమార్, సాల్మన్ ఆరోక్యరాజ్‌లకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2000 బ్యాచ్‌కి చెందిన ఈ ఇద్దరు అధికారులకు ముఖ్య కార్యదర్శి హోదా కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్యకార్యదర్శిగా సురేష్ కుమార్‌ను రీడిజిగ్నేట్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సాల్మన్ ఆరోక్యరాజ్ ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్‌లకు కార్యదర్శి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సీఎంవోలో సహాయ కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రాకు అక్కడే సీఎంవో కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. వీరపాండ్యన్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా కొనసాగనున్నారు. కడప జిల్లా కలెక్టర్‌గానే శ్రీధర్‌ను కొనసాగిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఐపీఎస్ అధికారులు విక్రాంత్ పాటిల్, సిద్ధార్థ్ కౌశల్‌కు పదోన్నతి కల్పించారు.

## ఏపీ సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పిన
# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

### తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది

- తిరుమల శ్రీవారి దర్శనాల విషయంలో ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం
- తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతి
- ఈ నిర్ణయంపై తెలంగాణ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు
- గత కొంత కాలంగా తిరుమల కొండపై శ్రీవారి దర్శనాల్లో తమకు ప్రాధాన్యం దక్కడం లేదని..
- తెలంగాణకు చెందిన ప్రజా ప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు
- ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసుల లేఖలకు అనుమతి
- వారానికి 2 బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి లేఖలు అనుమతి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ట్వీట్

తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ ఎఎమ్మెల్యే, ఎంపీల తిరుమల శ్రీవారి దర్శనాల విషయంలో ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు. వారానికి 4 సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించారు. వారానికి 2 బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అనుమితించనున్నారు. ఈ మేరకు టీటీడీకి సమాచారం ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం.





తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనాల విషయంలో ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించారు. ఈ నిర్ణయంపై తెలంగాణ ప్రజాప్రతినిధులు హర్షం

..2వ పేజీలో



# అప్పటివరకు అరెస్టు చేయొద్దు..!!

### కేటీఆర్ క్వాష్ పిటీషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వ్


ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో నిబంధనలు ఉల్లంఘించి విదేశీ సంస్థకు ప్రభుత్వ సొమ్మును చెల్లించారన్న ఫిర్యాదుతో.. మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే..

..2వ పేజీలో



## లబ్ధిదారుల ఇంటికి వెళ్లి.. స్వయంగా
# కాఫీ కలిపిన చంద్రబాబు

పల్నాడు జిల్లా యల్లమందలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారితో మాట్లాడారు. శారమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి పింఛన్ నగదును చంద్రబాబు అందజేశారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె కూమార్తెకు మంచి చదువు చెప్పించాలని అధికారులను ఆదేశించారు. నీట్ కోచింది ఇప్పించాలని సూచించారు. శారమ్మ కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. లక్ష రుణం ఇప్పించాలని సూచించారు. మరో లబ్ధిదారుడు ఏడుకొండలు ఇంట్లోకి వెళ్లి సీఎం పలకరించారు. వారి ఇంట్లో స్వయంగా కాఫీ కలిపి ఏడుకొండలు కుటుంబ సభ్యులకు చంద్రబాబు అందించారు. వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.



## ఐదు కోట్ల మంది ప్రజలే...
# నాకు హైకమాండ్!

### ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చా..

- ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన
- పల్నాడు జిల్లా యల్లమందలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు
- లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు
- గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు
- ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం..
- ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా..
- ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది..
- ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా..
- నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన..
- పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేం
- 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు..
- పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలి..
- కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటా...: చంద్రబాబు హామీ

**యల్లమంద:** ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు ప్రసంగించారు. "గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడిగా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ " అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## ఏపీ సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పిన...

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

**(మొదటిపేజి తరువాయి)** వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా తిరుమల కొండపై శ్రీవారి దర్శనాల్లో తమకు ప్రాధాన్యం దక్కడం లేదని.. తెలంగాణకు చెందిన ప్రజా ప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసుల లేఖలను అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయం తీసుకున్నారు. వారానికి 4 లేఖలను అనుమతించాలని చెప్పినట్లు తెలిపారు. వారానికి 2 బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించారు. ఈ నిర్ణయంపై తెలంగాణ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంపై.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ట్వీట్ చేశారు. ఈ మేరకు పోస్టుతో పాటు వాళ్లిద్దరు పరస్పరం రాసుకున్న లేఖలను కూడా రేవంత్ రెడ్డి షేర్ చేశారు. ఈ పోస్టుతో పాటు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి రాసిన లేఖను.. దానికి స్పందిస్తూ చంద్రబాబు రాసిన లేఖను రేవంత్ రెడ్డి పంచుకున్నారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల విజ్ఞాపన లేఖలను అనుమతించ డానికి ఆదేశాలిచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ @ncbn గారికి ముఖ్యమంత్రి శ్రీ @revanth_anumula% గారు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీవారి దర్శనంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించినందుకు తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఈ అంశంపై ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కృషి చేశామని, ఇది ఫలించిందన్నారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రజాప్రతినిధుల సిఫార్సును అంగీకరించడం కొత్త సంవత్సర కానుకగా మంత్రి కొండా సురేఖ అభివర్ణించారు. తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. మరోవైపు ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్వాగతించారు. ఏపీ ప్రజా ప్రతినిధులతో సమానంగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలు అనుమతించాలని కోరారు. తిరుమలలో తానేం తప్పుగా మాట్లాడలేదన్నారు మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్. తెలంగాణ భక్తుల మనోభావాలను మాత్రమే వ్యక్త పరిచానని చెప్పారు.

## భారతదేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి

# ఎవరో తెలుసా..?

### వారి సంపద ఎంతో తెలుసా?

**అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) దేశంలోని ముఖ్యమంత్రులకు సంబంధించిన కీలక సమాచారాన్ని వెల్లడించింది. ఒక్కో ముఖ్యమంత్రి సగటు సంపద రూ.52.59 కోట్లుగా నివేదిక పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు రూ. 931 కోట్ల ఆస్తులతో భారతదేశపు అత్యంత ధనిక ముఖ్యమంత్రి కాగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేవలం రూ. 15 లక్షల ఆస్తులతో అతి తక్కువ సంపద కలిగిన ముఖ్యమంత్రిగా నిలిచారు.**

భారతదేశంలోని 31 మంది ముఖ్యమంత్రుల మొత్తం సంపద రూ.1,630 కోట్లు. భారతదేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్




చంద్రబాబు నాయుడు నిలిచారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేవలం రూ. 15 లక్షల ఆస్తులతో అతి తక్కువ ఆస్తులున్న ముఖ్యమంత్రిగా వెల్లడించారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ నికర విలువ రూ.332 కోట్లతో రెండవ అత్యంత సంపన్న ముఖ్యమంత్రి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సోమవారం(డిసెంబర్ 30) విడుదల చేసిన నివేదికలో ఈ సమాచారం ఉంది. ఒక్కో ముఖ్యమంత్రి సగటు సంపద రూ.52.59 కోట్లు అని నివేదిక చెబుతోంది. 2023-2024లో భారతదేశ తలసరి నికర జాతీయ ఆదాయం ఎన్ఎన్ఐ సుమారు రూ. 1,85,854 కాగా, ముఖ్యమంత్రి సగటు స్వీయ ఆదాయం రూ. 13,64,310, ఇది భారతదేశ సగటు తలసరి ఆదాయం కంటే 7.3 రెట్లు ఎక్కువ. ఇందులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు రూ. 931 కోట్ల ఆస్తులతో భారతదేశపు అత్యంత సంపన్న ముఖ్యమంత్రి కాగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేవలం రూ. 15 లక్షల ఆస్తులతో అతి తక్కువ సంపద కలిగిన ముఖ్యమంత్రి. చంద్రబాబు నాయుడుకు రూ.10 కోట్లకు పైగా అప్పులు ఉన్నాయని నివేదిక పేర్కొంది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సోమవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించారు. ఇక జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా రూ. 55 లక్షల ఆస్తులతో జాబితాలో రెండవ అతి తక్కువ సంపన్న సిఎం కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ 1.18 కోట్ల రూపాయల ఆస్తులతో మూడవ అతి తక్కువ సంపన్న సిఎంగా ఉన్నారు. ఖండూకు అత్యధికంగా రూ.180 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు రూ.23 కోట్లు ఉన్నట్లు ప్రకటించారు. కాగా, 13 మంది ముఖ్యమంత్రులు తమపై క్రిమినల్ కేసులను ప్రకటించారని, 10 మంది (32 శాతం) హత్యాయత్నం, కిడ్నాప్, లంచం, క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిన కేసులను చేర్చారని పేర్కొంది. దేశంలోని 31 మంది ముఖ్యమంత్రులలో ఇద్దరు మాత్రమే మహిళలు %-% పశ్చిమ బెంగాల్‌కు చెందిన మమతా బెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి కావడం విశేషం. 38 ఏళ్ల అతిషి దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన సీఎం కూడా. 77 ఏళ్ల విజయన్ దేశంలోనే అత్యంత వృద్ధ ముఖ్యమంత్రి. బీహార్‌కు చెందిన నితీష్ కుమార్ మాత్రమే ఎమ్మెల్సీగా ఉండగా, మిగిలిన వారు ఎమ్మెల్యేలుగా ఉన్నారని నివేదిక సూచిస్తుంది.

# ఛీ.. ఛీ.. ఎంత పని చేశావ్..

### భార్యపై అనుమానంతో 9 నెలల పసిపాపను..

**అనుమానం పెనుభూతమైంది.. తనకు పుట్టలేదన్న అనుమానంతో తొమ్మిది నెలల చిన్నారికి యాసిడ్ పోశాడో తండ్రి.. తీవ్రమైన నొప్పితో అల్లాడిపోయిన ఆ పాప అపస్మారకస్థితిలోకి వెళ్ళిపోయింది. మెరుగైన వైద్యం కోసం ఆ చిన్నారిని గుంటూరుకు తరలించారు. ఒంగోలు మండలం కరవది గ్రామంలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.**



అనుమానం పెనుభూతమైంది.. తనకు పుట్టలేదన్న అనుమానంతో తొమ్మిది నెలల చిన్నారికి యాసిడ్ పోశాడో తండ్రి.. తీవ్రమైన నొప్పితో అల్లాడిపోయిన ఆ పాప అపస్మారకస్థితిలోకి వెళ్ళిపోయింది. మెరుగైన వైద్యం కోసం ఆ చిన్నారిని గుంటూరుకు తరలించారు. ఒంగోలు మండలం కరవది గ్రామంలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒంగోలు రూరల్ మండలం కరవది సమీపంలో రొయ్యల చెరువుల్లో పని చేసేందుకు మన్యంజిల్లా పాడేరు నుంచి మువ్వల భాస్కర్‌రావు, లక్ష్మి దంపతులు వచ్చారు. పది రోజుల క్రితం వచ్చిన ఈ దంపతులకు 9 నెలల చిన్నారి ఉంది. అయితే ఆ పాప తనకు పుట్టలేదన్న అనుమానం పెంచుకున్నాడు భాస్కర్‌రావు. భార్యతో తరచూ గొడవలు పడేవాడు.. అయితే.. రొయ్యలకు వ్యాధులు రాకుండా ఉండేందుకు యాసిడ్ లాంటి పదార్ధం చెరువుల్లో వినియోగించేవారు. ఈ క్రమంలోనే.. ఈ యాసిడ్‌నే తొమ్మిది నెలల చిన్నారి వైష్ణవికి తాగించాడు భాస్కర్ రావు.. దీంతో ఒక్కసారిగా తీవ్రమైన నొప్పితో అల్లాడిపోయిన ఆ చిన్నారి అపస్మారకస్థితిలోకి వెళ్ళిపోయింది. చిన్నారి ఏడుపు చూసి వెంటనే భార్య లక్ష్మి, చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకుని బిడ్డను ఏం చేశావంటూ తండ్రి భాస్కర్‌రావును ప్రశ్నించారు. ఈ బిడ్డ తనకు పుట్టలేదని, తన ఊర్లో చాలా మంది తనకు చెప్పారంటూ భాస్కర్ రావు చెప్పాడు. అందుకే చంపేందుకు యాసిడ్ పోశానంటూ కర్కశంగా చెప్పాడు.. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పాపను 108 వాహనంలో చిన్నారిని ఒంగోలు రిమ్స్ తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. భాస్కరరావుకు మొత్తం నలుగురు సంతానం కాగా చివరగా వైష్ణవి పుట్టింది. అల్లారుముద్దుగా ఉన్న ఆ చిన్నారి తనకు పుట్టలేదన్న అనుమానంతో తండ్రి భాస్కర్‌రావు ఈ దారుణానికి ఒడిగట్టాడు. తన భర్త ఇంత దారుణానికి పాల్పడతాడని తాను ఊహించలేదని ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. తనకు పుట్టలేదన్న అనుమానంతోనే చిన్నారికి యాసిడ్ తాగించానని భాస్కర్‌రావు ఎలాంటి పశ్చాతాపం లేకుండా చెబుతుండటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.. ఇంతటి దారుణానికి పాల్పడిన భాస్కర్ రావుపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జనవరి 4న తెలంగాణ కేబినెట్ భేటీ.. రైతు భరోసా, రేషన్‌కార్డులపై చర్చ?



**హైదరాబాద్:** తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.

## అస్సాంలో కొడాలి నాని...

# ప్రధాన అనుచరుడు అరెస్ట్

**మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని గుడివాడ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం.**

**గుడివాడ:** మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని గుడివాడ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. వైకాపా హయాంలో గుడివాడ తెదేపా కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీని కీలక సూత్రధారిగా పోలీసులు గుర్తించి అతడిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే



ఈ కేసులో 13 మంది వైకాపా కార్యకర్తలు అరెస్టయి రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా కాళీని అస్సాంలో గుడివాడ పోలీసు బృందాలు పట్టుకున్నాయి. వైకాపా హయాంలో గడ్డం గ్యాంగ్ ముసుగులో నిందితులు అరాచకాలకు పాల్పడ్డారు. వైకాపా అధికారంలో ఉండగా 2022 డిసెంబర్ 25న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, తెదేపా కార్యాలయంపై పెట్రోల్ ప్యాకెట్‌లతో దాడులకు తెగబడ్డారు. ఈ విషయంపై నమోదైన కేసులో ఇప్పటికి వరకు 13 మంది కాళీ అనుచరులను ఇటీవల గుడివాడ వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ప్రధాన నిందితుడు కాళీ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. అతడు ఈశాన్య రాష్ట్రమైన అస్సాం వెళ్లి అక్కడ చేపల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే కాళీ కదలికలపై నిఘా ఏర్పాటు చేసి మంగళవారం అరెస్ట్ చేసినట్లు తెలిసింది. దీన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. త్వరలో నిందితుడిని గుడివాడ తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచే అవకాశముంది. మరోవైపు ఇదే కేసులో మాజీ మంత్రి కొడాలి నాని కూడా అరెస్ట్ అయ్యే అవకాశముంది. గతంలో అరెస్టయిన 13 మంది నిందితులను గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కస్టడీకి తీసుకుని రెండురోజుల పాటు విచారించారు. ఈ క్రమంలో వారు కొడాలి నాని ఆదేశాల ప్రకారమే దాడులకు పాల్పడ్డామని వెల్లడించినట్లు సమాచారం. వారి మాటల్లో వాస్తవాలు ఉన్నట్లు రుజువైతే కొడాలి నానిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది.

# మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు

**రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది.**

**మచిలీపట్నం:** రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. ఆయన్ను ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నం లోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల



రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు. వైకాపా హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు (రూ.లక్షల్లో)లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

## లేటెడ్ ఐటీఆర్‌ల దాఖలుకు గడువు పొడిగింపు

బిలేటెడ్/ రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేసేందుకు గడువును ఆదాయపు పన్ను విభాగం పొడిగించింది. వాస్తవానికి నేటితో (డిసెంబర్ 31) గడువు ముగియనుండగా.. భారత నివాసితులకు 2025 జనవరి 15 వరకు అవకాశం కల్పించింది. జులైలో ఎవరైతే ఐటీఆర్ దాఖలు చేయలేదో వారు జరిమానా చెల్లించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. అలాగే గడువు లోపు ఐటీఆర్ సమర్పించినా ఒకవేళ అవసరమైతే రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాలనుకున్నవారూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. గత ఆర్థిక సంవత్సరం అంటే 2023-24 (మదింపు సంవత్సరం 2024-25)కు సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు ఈ ఏడాది జులై 31తోనే ముగిసింది. ఏదైనా కారణంతో రిటర్నుల ప్రక్రియను పూర్తిచేయని వారికి చివరి అవకాశం చట్టం కల్పిస్తోంది. అలా ఆగస్టు 1 నుంచి డిసెంబరు 31 వరకూ దాఖలు చేసిన రిటర్నులను 'బిలేటెడ్ రిటర్న్'గా పేర్కొంటారు. బిలేటెడ్ ఐటీఆర్ సమర్పించే వారి వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉన్నప్పుడు రూ.1,000, అంతకుమించి ఉంటే రూ.5,000 వరకూ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా ఈ గడువును జనవరి 15 వరకు పొడిగించారు. చివరి అవకాశాన్నీ వినియోగించుకోకపోతే.. వ్యాపారం, మూలధన నష్టాలు వంటి వాటిని ముందు సంవత్సరాలకు సర్దుబాటు చేసే అవకాశం కోల్పోతారు. కొత్త పన్ను విధానంలోనే రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది.

## అక్కడ న్యూ ఇయర్ వచ్చేసింది.. 2025కు గ్రాండ్ వెల్‌కమ్

**మరో ఏడాది చరిత్రగా మారింది. భారతీయులు కొత్త ఏడాది కోసం ఎదురుచూస్తుండగా.. కొన్ని చోట్ల ఇప్పటికే నూతన సంవత్సరం ఆరంభమైంది.**

ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్ర. అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి రెడీ అవుతున్నాం. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే (3.30%ూవీ ×ూ%) నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ (3.45PM IST) 2025లోకి ఎంటర్ అయింది. **కొత్త ఏడాదిలోకి న్యూజిలాండ్...** న్యూజిలాండ్ వాసులు కూడా 2025 (%చీవష ఎముతీ% 2025)లోకి అడుగుబెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.

**ఏయే దేశాల్లో ఎప్పుడు..** ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి.

# అప్పటివరకు అరెస్టు చేయొద్దు..!!

## కేటీఆర్ క్వాష్ పిటీషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వ్

**ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో నిబంధనలు ఉల్లంఘించి విదేశీ సంస్థకు ప్రభుత్వ సొమ్మును చెల్లించారన్న ఫిర్యాదుతో.. మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాడీవేడిగా వాదనలు జరిగాయి..**


ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో నిబంధనలు ఉల్లంఘించి విదేశీ సంస్థకు ప్రభుత్వ సొమ్మును చెల్లించారన్న ఫిర్యాదుతో.. మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. క్వాష్ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో వాడీవేడిగా వాదనలు జరిగాయి.. వాదనలు ముగిసిన అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.. అంతేకాకుండా.. క్వాష్ పిటీషన్ పై తీర్పు వచ్చేంత వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ప్రభుత్వం తరపున AG సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించగా.. కేటీఆర్ తరపున సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు.. BNS వచ్చాక



IPC కింద ఎందుకు కేసు పెట్టారని హైకోర్టు ప్రశ్నించింది.. 14 నెలల క్రితం నేరం జరిగిందని ..ఐపీసీ కింద కేసు నమోదు చేశారని కోర్టుకు చెప్పారు కేటీఆర్ న్యాయవాది.. విదేశీ సంస్థ పేరు ఏంటి అని ప్రశ్నించిన హైకోర్టుకు.. FEO వివరాలు వెల్లడిం చారు.. 13(1) (a) సెక్షన్ అసలు వర్తించదని.. డబ్బుల ద్వారా లబ్ధిపొందింది కేటీఆర్ కాదంటూ తెలిపారు. కేటీఆ ర్‌పై ఐదు ఆరోపణలు చేశారు.. నిధులు చేరిన FEOను నిందితుల జాబితాలో చేర్చలేదన్నారు. థర్డ్ పార్టీ లబ్ధిపొందిందని చెబుతున్నారు..కానీ థర్డ్ పార్టీ ఎవరో ఎఫ్ఐఆర్‌లో చెప్పలేదన్నారు. అప్పటి మంత్రిగా ఫైల్‌పై సంతకం చేసినందుకు కేసులో నిందితుడిగా చేర్చారన్నారు. అరవింద్‌కుమార్ ఫైల్ పెట్టారు..కేటీఆర్ సంతకం చేశారన్నారు. అగ్రిమెంట్ చేసుకుంటే తప్పు ఎలా అవుతుందన్న సిద్ధార్ద్ దవే.. విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకోవద్దనే నిబంధన ఉందా అని ప్రశ్నించారు. ఐపీసీ 405, 409పై సుప్రీం తీర్పులను కోర్టులో ప్రస్తావించిన కేటీఆర్ న్యాయవాది.. కేటీఆర్‌పై కేసును క్వాష్ చేయాలని కోరారు సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కేటీఆర్ రూల్స్‌కి విరుద్ధంగా నిధులు దుర్వినియోగం చేశారన్నారు. ప్రభుత్వ ఒప్పందాలు అన్ని బిజినెస్ రూల్స్ ప్రకారం ఫాలో అవ్వాలని.. కానీ అలా జరగలేదన్నారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఇప్పటికే ఈడి నోటీస్ ఇచ్చిందని తెలిపారు.

# నూతన శివాలయానికి...
# రూ.5000 వితరణ

**హిందూపురం డిసెంబర్ 30 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల కేంద్రం కస్తూరిబాయ్ గాంధీ పాఠశాల సమీపంలో నిర్మాణ దశలో ఉన్న



శివాలయానికి చిలమత్తూర్ మాజీ ఎంపీపీ గౌరీ శంకర్? 5000 రూపాయలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న ఆలయాలకు ఎన్నో సేవలు చేశానని భవిష్యత్తులో కూడా సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ దశలో ఉన్న శివాలయానికి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ వట్టెన్న, బీరేపల్లి లక్ష్మీనారాయణ, కాలువపల్లి అశ్వర్థప్ప, వెంకటరమణ ప్ప,లేపాక్షి బుడ్డన్న గారి వెంకటరమణప్ప, కల్లూరు కిష్టప్ప గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి కురువ కులస్తులకు...
# ఎస్సీ జాబితా నుండి తొలగించండి

**గుంతకల్ తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా**

**తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 31 సూర్య న్యూస్** మాదాసి కురువ కులస్తులను ఎస్సీ జాబితా నుండి తక్షణమే తొలగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్ మాదిగ





డిమాండ్ చేశారు. మంగళవారం గుంతకల్ కార్యాల యం ముందు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీలు కానీ వారిని కలిసి ఎస్సి క్యాటగిరేషన్ కోసం వార్డు గ్రామ సచివాలయాలలో కనపరిచిన జాబితాలో ఎస్సీలు కాని వారిని ఎస్సీలుగా చేర్చడం ఇది ఎంత వరకు సమంజసమని ఆరోపిం చారు. మాదాసి కురువ కులస్తులను ఎస్సీ కేటగిరేషన్లో చేర్చడం అన్యాయం అన్నారు. దీంతో నిజమైన ఎస్సీ లో ఉన్నటువంటి 59 ఉపకులాలకు మాదిగ ,మాల ,ఉపకులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లాలో అన్ని గ్రామ వార్డు సచివాలయంలో కనబరిచిన జాబితాలో మాదాసి కురువ మదారి కురువలను చేర్చడం చాలా హేయమైనా చర్యగా పేర్కొన్నారు.మాదారి కురువ మాదాసి కురువలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందినారు అని తెలియజేశారు. మా దారి కురువ మాదాసి కురువ కులస్తులు అంటరానితనమునకు గురికాలేదు, వివక్షతకు గురి కాలేదు, కేవలం రాజ్యాంగంలో వివక్షతకు గురి అయిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు .అనంతపురం జిల్లా నందు మాదాసి కురువ మాదారి కురువ కులస్తులు అక్రమంగా అసత్యంగా అడ్డదారిలో ఎస్సీ కుల సర్టిఫికెట్లు పొందుటకు ప్రయత్నించుచున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పూర్తిస్థాయిలో ఖండిస్తున్నాము అన్నారు అన్నారు.ఎవరైనా తప్పుడు సమాచారంతో తాసిల్దార్ ఆఫీస్ కి వచ్చి మా దారి కురవలు మాదాసి కురువలు ఎస్సీ సర్టిఫికెట్లు ఎస్సీ కులస్తులుగా అడిగితే వారిపై పూర్తి సమగ్రంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుంతకల్ మండల తాసిల్దార్ ను కోరారు.గుంతకల్ తాసిల్దారు వారికి మెమరాండం , వినతి పత్రం లిఖితపూర్వకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ, గుంతకల్ మండల అధ్యక్షులు డి సుంకన్న మాదిగ, మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, మండల కార్యదర్శి బి నాగప్ప మాదిగ ,ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి మస్తాన్ మాదిగ,యువసేన నాయకులు హరీష్ మాదిగ, రాజేష్ మాదిగ, మహే ష్ మాదిగ ,రాము మాదిగ ,బాలు మాదిగ ,శిఖామణి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల నిరసన

**జగ్గయ్యపేట డిసెంబర్31 సూర్య న్యూస్ :** అనంతపురంలో న్యాయవాది బివి శేషాద్రి మృతికి కారణమైన సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జగ్గయ్యపేట



బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులు బహిష్కరించి కోర్టు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాగ సుందరరావు మాట్లాడుతూ అనంతపురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ,న్యాయవాది శేషాద్రి పట్ల అనుసరించిన అనుచిత ప్రవర్తనతో మానసిక ఆందోళనకు గురై న్యాయవాది మృతుడైనారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ సెక్రటరీ దామాల సంతోష్, కోశాధికారి మెట్టెలఆంజనేయులు,సీనియర్ న్యాయవాదులు జగన్నాథ రావు,గోనెల వెంకటేశ్వర్లు, జోనబోయిన శ్రీనివాసరావు, ఎస్ నరసింహారెడ్డి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు , కాంతారావు, పూల నాగరాజు, కృష్ణయ్య, కే శ్రీనివాసరావు, బెజవాడ బిక్షమయ్య, ఆర్ వి ఎల్ లక్ష్మీనారాయణ, కిషోర్, కరీసే రత్నబాబు,జూజ్జవరపు అశోక్, ప్రతాపరెడ్డి, బొడ్డు శ్రీధర్, రవి, మురళి, డివి కృష్ణ, మాతంగి నరేష్, శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విలేకర్లకు స్వీట్స్ పంపిణీ

**వైసిపి మండల కన్వీనర్ బి.రవీంద్రారెడ్డి**



**తొండూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్:** ముందస్తుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన వైసిపి మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి మంగళవారం మండలంలోని మల్లెల గ్రామంలో తన స్వగృహంలో పత్రికా విలేకరులకు ముందస్తుగా ఒకరి నొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నార్ను అనంతరం పత్రికా విలేకరులకు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేశార్ను కార్యక్రమంలో విలేకరులు శ్రీనువాసులు యాదవ్ సాక్షి కాసిం ఈనాడు భాస్కర రెడ్డి సాయంకాలం వాసుదేవ రెడ్డి జన ప్రగతి నాగేంద్ర ప్రభాత వార్త వాసుదేవ ఆచారి ఆంధ్రప్రభ పాల్గొన్నారు.

# ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బరిలో బెంగళూరు కిషోర్

**గత ప్రభుత్వ హయాంలో వైకాపా అణచివేతకు భయపడని బెంగళూరు కిషోర్**

**వైకాపా ప్రభుత్వంలో అప్పటి మంత్రికి ఎదురొడ్డి తెదేపా సర్పంచ్ ను గెలిపించిన బెంగుళూరు కిషోర్**

**కరోనా సమయంలోనూ, ప్రత్యేక వైద్య శిబిరాలతో ఆలూరు అభివృద్ధికి అండదండగా నిలిచిన బెంగుళూరు కిషోర్**

**2024 ఎన్నికలలోనూ తెదేపా పార్టీ గెలుపుకు ఎంతో కృషిచేసిన బెంగుళూరు కిషోర్**

**తెదేపా అభివృద్ధికి అనునిత్యం సహకరిస్తున్న బెంగుళూరు కిషోర్..రైతుల,ఉపాధి కూలీల కోసం అనునిత్యం నడుం బిగిస్తున్న బెంగళూరు కిషోర్**

**కర్నూలు బ్యూరో డిసెంబర్31సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యనే విడుదల చేసిన మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కోసం ఆలూరు నియోజకవర్గంలో ఎస్సీ వర్గానికి ఆస్థానం రిజర్వు కావడంతో ఆ స్థానానికి కర్నూలు జిల్లా ఆలూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్న బెంగుళూరు కిషోర్ ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రేసులో తాను కూడా బరిలో ఉన్నట్లు తమవంతుగా శతాధిక ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తూనే గత వైకాపా ప్రభుత్వంలో ఆనాటి వైకాపా నాయకులకు ధీటుగా ఎదురొడ్డి ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తమవంతుగా బెంగుళూరు కిషోర్ కృషిని చేస్తూ వచ్చారు. అలాగే గతంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి ఉండగానే సర్పంచ్ బరిలో తెలుగుదేశం పార్టీ పరంగా ఆలూరు మండల సర్పంచ్ గా తమ సోదరి అరుణ దేవిని గెలిపించటంలో తమ వంతుగా కృషి చేసిన వ్యక్తిగా బెంగళూరు కిషోర్ ఆలూరులో పార్టీ పటిష్టత కోసం పనిచేశారు. అంతేకాకుండా కరోనా సమయంలో కూడా గ్రామంలో చక్కటి సేవలు అందించి కరోనా మహమ్మారిని మొటుమాయం చేసేందుకై శ్రమించి తమ వంతుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతేకాకుండా గత వైసీపీ ప్రభుత్వంలో డబ్బుకు ఆశపడకుండా బెదిరింపులకు భయపడకుండా అణచివేతలకు తలవంచగా అన్ని రకాలుగా గొడవలకు సైతం వెన్నుచూపకుండా అభివృద్ధికి తమ సొంత నిధులతో సైతం ఆలూరు ను అన్ని రకాలుగా అభివృద్ధి పరచేందుకై, అహర్నిశలు కృషి చేసిన వ్యక్తిగా బెంగళూరు కిషోర్ తన స్వంత ఉద్యోగాన్ని సైతం వదిలి ఆలూరులో అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కంకణం పూనారని అలాంటి వ్యక్తిని ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అందలం ఎక్కిస్తే అటు రైతులకు, మార్కెట్లోని ప్రజలకు సైతం గిట్టుబాటు ధరలు మరియు అందరినీ కలుపుకొని అందరి కృషితో మార్కెట్ను మరింత అభివృద్ధి పరుస్తారని అందుకే అలాంటి వ్యక్తికి ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని దక్కేలా ప్రతి



ఒక్కరూ ఆయనకు వెన్నుదన్నులా ఉండే ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికయ్యాల తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పలువురు ఆలూరు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రజల మధ్యలోకి వెళ్లి ఉపాధి కూలీలకు రైతన్నలకు పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఉపాధి కూలీలకు కలిగే లాభాలను సైతం వారికి తెలియపరచి పార్టీలో తమ వంతుగా పనిచేస్తున్నారని అలాంటి వ్యక్తిని ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇస్తే మరింత అభివృద్ధి ఉంటుందని ఆలూరు రైతులతో పాటు ప్రజలు కూడా బెంగళూరు కిషోర్ వైపు తమ దృష్టి చూయిస్తున్నారు. అంతేకాకుండా ఆలూరు నియోజకవర్గం అన్నిట్లోనూ వెనుకబడి ఉందని అలాంటి సమయంలో ఆలూరు మార్కెట్ యార్డుకు చైర్మన్గా విద్యావంతుడు సౌమ్యుడు సామాన్యుడు ప్రజల కష్టాలు తెలిసిన వాడు మాట ఇస్తే ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చే వాడు తనపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చిరునవ్వుతోనే సమాధానం చెబుతూ ముందుకు వెళ్లే బెంగుళూరు కిషోర్ లాంటి నాయకుడిని ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తప్పకుండా ఎన్నుకోవాలని అందుకు నాయకులంతా ముందుకు వచ్చి ఆయనకు మద్దతు తెలపాలని స్వచ్ఛందంగా బెంగళూరు కిషోర్ కూడా ఇందుకు సుముఖంగానే ఉన్నారని అయితే పార్టీ దిగ్గజం ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ మరియు స్థానిక నేతలు కూడా తమకు అనుకూలంగా ఉండి తమను ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఒక అవకాశం ఇవ్వాలని ఆయన కూడా అందరితో కలిసి చర్చిస్తున్నట్లు సమాచారం. అయితే అధినాయకత్వం కూడా ఇలాంటి యువతను ప్రాధాన్యతనిస్తూ ఆలూరు లో వెనుకబడిన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే మనస్తత్వం కలిగిన మంచి వాక్చాతుర్యం గల బెంగళూరు కిషోర్ కు అవకాశం ఇచ్చి పార్టీ పరంగా కృషి చేయాలని పలువురు రాజనీతిజ్ఞులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## స్కూటీలో పాము యువకుడికి...
# తప్పిన ప్రమాదం

**ఆత్రేయపురం కొత్తపేట డిశంబర్ 31సూర్య న్యూస్ :** స్కూటీ లో పాము యువకుడికి ప్రమాదం తప్పింది. కొత్తపేటలో చిట్టూరి నిఖిల్ అనే యువకుడు స్కూటీపై ప్రయాణం



చేస్తుండగా స్కూటీ హెడ్ లైట్ లోపలి నుండి పాము బయటకు వచ్చింది. అంతటి తో ఆగకుండా చేతిపై ప్రాకుతుండగా అకస్మాత్తుగా చూసిన యువకుడు వెంటనే బండిని నిలిపివేసి బండి పై నుండి దిగిపోవడంతో ప్రమా దం నుండి బయటపడినాడు. కొత్తపేట స్టేట్ బ్యాంక్ కాలనీలో నివాసముంటున్న యువకుడి సుజుకి యాక్సెస్ స్కూటీ లో పార్క్ చేసిన బండిలోకీ ఎప్పుడు చేరిందో తెలియదు స్కూటీ లోపల పాము చేరింది.యువకుడు వారి పిన్నిని స్కూటీపై ఎక్కించుకొని బయటికి వెళ్లి వస్తుంటే పాము అకస్మాత్తుగా బయటకు వచ్చింది. మొదట కంగారుపడిన తర్వాత యువకుడు చాకచక్యంగా వెనక ఉన్న వారి పిన్నిని దిగమని బండిని రోడ్డుపై నిలిపివేయడంతో ప్రమాదం తప్పడంతో ఇద్దరు ఊపిరి పిలుచుకున్నారు. చుట్టుపక్కల వారు వచ్చి స్కూటీని అధమాయించడంతో పాము లోపట నుండి బయటికి వచ్చి మెల్లగా జారుకుంది. వెహికల్ తీసేటప్పుడు, తలకు హెల్మెట్ ధరించేటప్పుడు జాగ్రత్త వహించాలని పలువురు సూచించారు.

## ఎస్సీ కుల గణన జాబితా నుండి...
# మాదాసి మాదారి కురువలను తొలగించాలి

**కుల గణన జాబితాలో తప్పులను తక్షణమే సరిదిద్దాలి**

**ఆలూరు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన**

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** ఎస్సీ కుల గణన జాబితా నుండి మాదాసి మాదారి కురువలను తొలగించాలని జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం కుల గణనలో తప్పులను తక్షణమే



సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ ఆలూరులోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అధ్యక్షుడు ముత్యాల గాది లింగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ఉమ్మడి రిజర్వేష న్లలో ఏబిసిడి వర్గీకరణను అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలను వేగవంతంగా చేపట్టాలన్నారు. అన్ని రంగాల్లో ఉన్నతంగా ఉన్న కురువలను ఎస్సీ జాబితాలో ఎలా చేరుస్తారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా హొలగుంద,ఆస్పరి మండలంలో అత్యధికంగా కురువలు ఉన్నతంగా ఆర్థికంగా ఉన్నారని, అలాంటి వారికి ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఎలా ఇస్తారంటూ ప్రశ్నించారు.ఇందులో భాగంగా ఈనెల 26 తేదీన ఆయా గ్రామ,వార్డు సచివాలయాలను అధికారులు ప్రదర్శించిన కుల గణనలో అనేక తప్పులు చోటుచేసుకున్నాయన్నారు.వీటిని సరిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ముత్యాల గాదిలింగ తెలిపారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ విజయ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులుబాలరాజు, మల్లి, సుధాకర్, గంగాధర్, ఉచ్చిరంగప్ప, చిప్పగిరి మండలం అధ్యక్షుడు జిఎస్. నెట్టికంటయ్య, ఈరప్ప, ఆనంద్, మహేష్, కిషోర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను కలిసిన మాజీ డివిఎంసి సభ్యులు

**నెల్లూరుకు వన్ మెన్ కమిషన్ రాకపై చర్చించిన కొప్పాల రఘు**

**నెల్లూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** ఎస్సీ సాంఘిక సంక్షేమ మరియు సాధికారిత డిప్యూటీ డైరెక్టర్ శోభారాణిని మంగళవారం నెల్లూరు, దర్గామిట్ట నందు వారి కార్యాలయంలో కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు శేషం సుదర్శన్.అనంతరం ఈనెల సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి వారి పత్రిక ప్రకటన తేదీ 26, 31 వరకు అనగా 5 రోజులు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ కులగణాల సోషల్ ఆడిట్ దృష్ట్యా ప్రతి గ్రామ సచివాలయాల నందు ఎస్సీ జాబితా అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయాలని ఇందుకు సంబంధించిన వీఆర్వో స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఈ విషయమై గ్రామస్థాయి ఎస్సీ ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం పట్ల నాటికి ఎస్సీ జాబితాలో లోపాలను గుర్తించే సమయం లేదని ఇందుకు సంబంధించి గ్రామ సచివాలయ సిబ్బంది వీఆర్వోలు కలిసి ముందస్తు ఎస్సీ కాలనీలో దండోరు వేయించాలని సూచించారు. అదేవిధంగా అధికారులు ఆ గ్రామాల్లో ఉన్న కాలనీలను సందర్శించి ఎస్సీ కులగణాల సోషల్ ఆడిట్ పై మరియు వన్ మ్యాన్ కమిషన్ రాకపై అవగాహన కల్పించి వారి అభ్యంతరాలను ఫిర్యాదుల



రూపంలో స్వీకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన షెడ్యూల్ కులాల వర్గీకరణ వన్ మ్యాన్ కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా జనవరి 3,4న నెల్లూరుకు రాకపై జిల్లాలో ఉన్న ఎస్సీ కుల సంఘాల ప్రతినిధులు, సంస్థలు, అసోసియేషన్లు నాయకులతో ముందస్తు సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేన గౌరవ సలహాదారులు వీరతాటి వెంకటేశ్వర్లు, వెంకటరమణ, చిన్న, సురేష్, రవి, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## తాసిల్దార్ ఎంపీడీవో చేతుల మీదుగా
# సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

**పామిడి డిసెంబర్ 31 సూర్య న్యూస్** అతి తక్కువ సమయంలోనే సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక అంచలంచలుగా ఎదుగుతూ ప్రజలకు అందగా ఉంటూ అవినీతిని






ఖండిస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నటువంటి సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ పామిడి మండల తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ఎంపీడీవో తేజొష్ణ చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఉన్నట్టుగా రాస్తూ అందరికీ అభిమానం సంపాదిస్తున్నటువంటి సూర్య జాతీయ వెలుగు దినపత్రిక రోజురోజుకు అంచలంచెలుగా ఎదిగి అందరికీ న్యాయం చేసే విధంగా అధికార ప్రతిపక్ష సమానంగా ముందుకు వెళ్తున్న సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పలు అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ లో
# కష్టపడ్డావారికే పదవులు

### తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్

**ఆలూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ లో కష్ట పడ్డవరికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ పదవులు ఇస్తారని ఆలూరు తెలుగు దేశం



పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. జనవరి 01 వ తేదీ ఇవ్వవలసిన సామాజిక పెన్షన్లను తెలుగు దేశం ప్రభుత్వం డిసెంబర్ 31 వ తేదీన మంజూరు చేసింది అందులో భాగంగా 31 వ తేదీ ఉదయం ఆలూరు ఎస్సీ కాలనీ నందు ఇందిరా నగర్ లో వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు పెన్షన్ దారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్ల ను పంపిణి చేశారు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం భారత దేశ చిత్రా పటంలో నిలిచే విధంగా అహర్నిశలు కష్టపడుతున్నారని పార్టీలో కష్టపడే వారికి పదవులు వస్తాయని ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎస్సీ రిజర్వ్ అయ్యిందని ఆశబావులు ఎక్కువగా ఉన్నారని పార్టీ కోసం కష్టపడ్డవారిని తెలుగుదేశం పార్టీ గుర్తించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇస్తుందని పార్టీ కోసం పనిచేసే వారికి సమస్థత న్యాయం జరుగుతుందని వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, డాక్టర్ నెట్టప్ప, గుండన్న, వన్నూర్ వలి, దద్దు,కొమ్మరాజు, కిట్టు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలూరు మండల ప్రజలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 31సూర్య న్యూస్:** ప్రజల శ్రేయస్సు, భద్రతలను దృష్టిలో ఉంచుకుని 31-12-2024 తేదీ రాత్రి నుండి 01-01-2025 వరకూ పోలీస్ శాఖ




ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడమైనది. నూతన సంవత్స రాన్ని ఆహ్వానిస్తూ నిర్వహించే వేడుకలు ఇళ్లలోనే ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, రోడ్లపైకి వచ్చి మీరు ఇబ్బంది పడి... మీ నుండీ ఇతరులు ఇబ్బంది పడే పరిస్థితికి అవకాశమివ్వకండని ఆలూరు ఎస్ఐ దిలిప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు మండల పరిధిలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటుంది. రోడ్లపై, కూడళ్లపై క్రాకర్లు కాల్చకూడదు. వేడుకల పేర్లతో ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకోబడునన్నారు. మైనర్లు వాహనం నడపకూడదు. మైనర్లు ఎవరూ వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు మరియు వాహన యజమానులు భాద్యత తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మోటార్ సైకిల్ పై త్రిపుల్ రైడింగ్ వెళ్ళకూడదు. నూతన సంవత్సర వేడుకలను సాకుగా చూపి బైక్‌లు, కార్లను రేసింగ్ చేసే వారిపై మరియు సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలను ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన డ్రైవింగ్ మరియు బహిరంగ ప్రదేశాల్లో రేసింగ్ చేయడం వంటివి %వీ.ఎ%. చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపితే %ఖ/ం 185 వీ.ఎ%. చట్టం ప్రకారం వాహనాలు సీజ్, రూ. 10,000/- మరియు/లేదా 6 నెలల జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ 03 నెలలు మరియు అంతకంటే ఎక్కువ కాలం శిక్ష ఉంటుందని ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. అలాగే ఆలూరు మండలంలోని ప్రజాప్రతినిధులకు, పలు పార్టీల నాయకులకు, అన్ని గ్రామాల ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## భారత మాజీ ప్రధానమంత్రి....
# డాక్టర్ మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ

**గుంతకల్లు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** గుంతకల్లు స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల( అటానమస్),నందు భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .ఏ .లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు హాజరై మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ..... మన్మోహన్ సింగ్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశానికి 14వ ప్రధానిగా పనిచేశారని, ఆయన దేశానికి చేసిన సేవలు ఆర్థిక రంగంలో దేశాన్ని బలపరచడం ద్వారా గుర్తింపు పొందాయని, ముఖ్యంగా 1991 లో భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో ఆర్థిక మంత్రిగా వున్న మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని ఆర్థిక పురోగతిలోకి నడిపించాయని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ అధ్యాపకులు ,హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ పి.జనార్ధన శాస్త్రి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల వల్ల ఒకప్పుడు భారతదేశ కంపెనీల వస్తు సేవల వినియోగం మాత్రమే మనకు అందుబాటులో ఉండేదని, కేవలం మూడు రకాల కార్లు, మూడు రకాల బైకులు, రెండు రకాల స్కూటర్ల బ్రాండ్స్ మాత్రమే దేశంలో అందుబాటులో ఉన్న పరిస్థితి ఉండేదని, ఆర్థిక సంస్కరణలలో భాగంగా మన్మోహన్ సింగ్ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో గణనీయమైన మార్పులు తీసుకొని వచ్చాయని ,మన దేశ ఆర్థిక పరిస్థితికి



ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాల వల్ల వ్యాపార రంగంలో అనవసరమైన పరిమితులు తొలగించడంతో విదేశీ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టే మార్గం సులభమైందని, భారత మార్కెట్లు గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్ వైపు దారితీసాయని పేర్కొన్నారు. కళాశాల చరిత్ర విభాగం విభాగాధిపతి డాక్టర్. కె.గోపి నాయక్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు భారతదేశ 80 శాతం అతను చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని ,మన జిడిపి వృద్ధిరేటులో అతని పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన హయాంలో ఆర్థిక సంస్కరణ వ్యవస్థ వేగంగా పెరిగిందని, కరోనా మహమ్మారితో ప్రపంచ దేశాలు ఆర్థికంగా కుదేలవుతున్నా భారతదేశం ఆకలి కేకలు లేకుండా నిలదొక్కు కుందంటే అది మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాల ఫలితమేనని పేర్కొన్నారు.

# పోలకల్ గ్రామంలో పొలం పిలుస్తోంది






**సి.బెళకల్ డిసెంబర్ 31 సూర్య న్యూస్** మండలంలోని పోలకల్ గ్రామం నందు రైతు సేవ కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ గ పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ బెలగల్ మండలంలోని రైతులు అందరూ ఎవరైతే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు లోన్స్ తీసుకున్నవారు మరియు అదేవిధంగా ఆ బ్యాంకు నందు అకౌంట్ కలిగిన వారు తప్పనిసరిగా తమ గ్రామంలోని ఆర్ ఎస్ కే సిబ్బంది వద్ద కచ్చితంగా వేలిముద్రలు వేసి, ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలకల్ గ్రామంలోని శనగ పంటను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఈవో హిమబిందు మరియు విఎఏ, ఎంపిఓలు మరియు రైతులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరణ

**పులివెందుల డిసెంబర్ 31 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘ



అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆవిష్కరించారు. ఆయనతోపాటు అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, శ్రీరంగ నాథ ఆలయ మాజీ చైర్మన్ యార్య వెంకటసుబ్బయ్యలతో పాటు బలిజ సంఘ పెద్దలు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లను రూపొందించి అందులో సంఘీయులకు సంబంధించిన వివరాలను పొందుపరచడం, పంచాంగ రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ సోపాల వీరా, ప్రధాన కార్యదర్శి రాచనేని %×% ఆంజనేయులు, కడియాల జనార్ధన్. శ్రీరామ్, బత్తిన నాగశేఖర్, వెంకటనారాయణ, సాగర్ బాబు, దరిమిశెట్టి బాబు, అల్లం చిన్నరంగనాయకులు, సాయి, శేషు, చలపతి, వెంకటేష్, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే...
# పెన్షన్లు పంపిణీ

### న్యూ ఇయర్ కావడంతో కుటుంబంలో ఆనందం నింపాలి
### 33 వ డివిజన్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

**నెల్లూరు డిసెంబర్ 31సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలల సమయంలో రాష్ట్రంలో ఉన్నటువంటి పింఛన్దారులకు ఒకటవ తేదీ న్యూ ఇయర్ రావడంతో









మూడు నెలల పటు ఎన్నడు లేని విధంగా ఒకరోజు ముందుగా ఫింషన్ పంపిణీ చేయడం జరిగింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిఆదేశాల మేరకుమంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం 33వ డివిజన్ నందు రేపు నూతన సంవత్సరం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు ముందుగా నే పింఛన్దారులకు పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 33వ డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల హజరత్ నాయుడు ఉదయం ఆరు గంటల నుంచి పింఛన్ పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు తో కలిసి ప్రతి పింఛన్దారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ ఇవ్వడం జరిగింది. ఒకరోజు ముందుగా ఇవ్వడంతో డివిజన్ లో ఉన్నటువంటి పింఛన్ తీసుకునే ప్రతి ఒక్కరు ఎంతో సంతోషం వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు . పై కార్యక్రమంలో డివిజన్ టిడిపి నాయకులు, భూత్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేదల ఇళ్లను ఎటువంటి పరిస్థితిలో తొలగించబోము

### 16వ డివిజన్లోని గుర్రాల మడుగు ...సంఘం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**నెల్లూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** నెల్లూరు నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదలఇళ్లను ఎటువంటి పరిస్థితిలో తొలగించబోమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నగరం లోని 16వ డివిజన్లోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ లతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని పింఛన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం ను ప్రజలకు అందిస్తుండ న్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 64 లక్షల మందికి పెన్షన్లను అందజేయుటకు సంవత్సరానికి 32 వేల కోట్లు





ఖర్చు చేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వివిధ రకాల పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకువస్తామన్నారు. పరిశ్రమలతోనే అభివృద్ధి సాధ్యమవు తుందని, ఆయా ప్రాంతాల యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చి వారి ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడుతుందన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నెల్లూరు నగర పరిధిలో 46,383 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గతానికి ఇప్పటికీ గణనీయంగా వచ్చిన మార్పును ప్రజలందరూ చూస్తున్నార న్నారు. నగరంలో పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ, మంచినీటి వసతి సౌకర్యాలను తొందర్లోనే పూర్తి చేస్తామన్నారు. నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదలఇళ్లను ఎటువంటి పరిస్థితుల్లో తొలగించమని, పేదఇంటి నుండి ఈ స్థాయికి వచ్చిన తనకు వారి సాధక భాదలు పూర్తిగా తెలుసునన్నారు. కొందరు చేస్తున్న ఇటువంటి అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రజలను కోరారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మాజీ జెడ్పిటిసి ఎం చంద్రశేఖర్**

**సి.బెళగల్ డిసెంబర్ 31 సూర్య న్యూస్** మండల మాజీ జెడ్పిటిసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అతడు మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గ స్థాయి అధికారు లకు , నాయకులకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్త లకు మరియు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుటకు ఎంతో సంతోషిస్తున్నాను , తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్న, అభిమానిస్తున్న కార్యకర్తలకు రాబోయే రోజుల్లో సి బెలగల్ మండలంను అభివృద్ధి పథంలో నడిపించేందుకు నా వంతు కృషి చేస్తానని, నిత్యం ప్రజల సమస్యలకు అందుబాటులో ఉంటానని సి.బెళగల్ మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రశేఖర్ తెలిపారు.



# తిరుమలగిరి వెంకన్న హుండీ లెక్కింపు

**జగ్గయ్యపేట డిసెంబర్ 31 సూర్య న్యూస్** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన హుండీలను మంగళవారం తెరిచి



లెక్కించారు.నందిగామ డివిజన్ తనిఖీ దారు పవన్ కళ్యాణ్,ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్,ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచర్యుల వారి సమక్షంలో తెరిచి లెక్కించారు.కంచికచర్ల మరియు జగ్గయ్యపేటకు చెందిన సేవా సమితి లెక్కించగా 25 లక్షల 27 వేల 733 రూపాయలు,బంగారం 45 గ్రాములు, వెండి 220 గ్రాములు, శివాలయం హుండీ రూ 35678, అన్నదానం హుండీ రూ.49637,మొత్తం 26,13,048 రూపాయల ఆదాయం వచ్చినట్లుగా ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి వరప్రసాద్ తెలియజేసారు.

## వృద్ధ వికలాంగులకు పింఛన్..

# అందజేసిన కరటూరి



**ఆత్రేయపురం డిశంబర్ 31సూర్య న్యూస్ :** నూతన సంవత్సరం ప్రారంభం ముందురోజే పింఛన్ పండుగ అని కొత్త సంవత్సరం కొత్త సంతోషంతో ప్రతి ఒక్క పింఛన్ అందుకునే వారికి రాబోయే 2025 ఇంటి బంధువులతో సంతోషంగా ఉండాలని కోనసీమ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు అన్నారు. మంగళవారం 31 తారీకు వృద్ధులకు వికలాంగులకు కొత్త పెన్షన్ అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . కూటమి ప్రభుత్వం సహకారంతో భర్త చనిపోయిన తరువాత స్పౌస్ క్రింద మహిళా పెన్షన్ లు అంకంపాలెం గ్రామం లో అధికారులతో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్తాబత్తుల రాజు , కుదప కృష్ణ మూర్తి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా పాఠశాల వార్షికోత్సవం




**తొండూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్:** ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాల హైస్కూల్లో 62 వ వార్షికోత్సవ సంబరాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం పాఠశాల వ్యవస్థాపకులు మఠం గంగిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభావేదిక ను దాత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. సాయంత్రం పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రాంగణం కళకళలాడింది. పిమ్మట విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## ఘనంగా ముందస్తు...

# నూతన సంవత్సర వేడుకలు

**హిందూపురం డిసెంబర్ 31సూర్య న్యూస్ :** నూతన సంవత్సరం లో న్యాయమూర్తులు కొత్త ఆలోచనలతో ప్రతి ఒక్కరూ ముందు వెళదామని న్యాయమూర్తులు కంపల్లె శైలజ,



శ్రీధర్, రాజ్యలక్ష్మి, లలితా లక్ష్మి, సుకుమార్ లు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో కొత్త భావాలను అలవర్చుకోవాలన్నారు. పాత సంవత్సరంలో జరిగిన చెడును మరిచిపోయి నూతన సంవత్సరంలో ఆనందోత్సవాల నడుమ ప్రశాంత ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని ఆకాక్షించారు. పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొత్త సంవత్సరంలో పయనిద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు, వివిధ కోర్టుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం ప్రారంభం ముందురోజే పెన్షన్ల పండుగ

## ఈ నెల నుండి స్పౌజ్ కేటగిరీ పింఛన్ల పంపిణీ ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం కొత్తపేట డిశంబర్ 31సూర్య న్యూస్ :** పింఛనుదారులకు అనువుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ చేయడమే తెలుగుదేశం, జనసేన, భాజపా ప్రభుత్వ ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం, కొత్తపేట, పలివెల గ్రామాలలో ఈరోజు జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సర పండుగ ప్రారంభోత్సవానికి ముందు రోజే రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ చేయడంతో పింఛన్ల పండుగ ఒకరోజు ముందే వచ్చిందని తెలిపారు.అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా సామాజిక భద్రత పింఛన్లు ఎక్కువమందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టి పింఛన్ల పంపిణీలో స్పౌజ్ కేటగిరీ





తీసుకొచ్చిందన్నారు.ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను మంజూరు చేయాలనే స్పౌజ్ కేటగిరీ విధానాన్ని ప్రజా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కేటగిరీలో కొత్తపేట మండలంలో 12,ఆలమూరు మండలంలో 11, రావులపాలెం 8, ఆత్రేయపురం మండలంలో 18 మొత్తంగా నియోజకవర్గంలో 49 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు.శ్రీకాకుళం పర్యటనలో భాగంగా నవంబర్ నెలలో ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన విధంగా స్పౌజ్ కేటగిరీ డిశంబరు నెల నుండే అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నవంబరు 1 తేదీ నుంచి డిశంబర్ 15 వ తేదీ వరకూ స్పౌజ్ కేటగిరీలో రాష్ట్రంలో 5402 మంది వితంతువులకు 4 వేల రూపాయల చొప్పున పింఛను అందించడం జరిగిందని చెప్పారు.అంతేకాకుండా వివిధ కారణాలతో గత మూడు నెలల కాలంలో రాష్ట్రంలో పింఛన్లు తీసుకోలేని వారికి మూడు,రెండు నెలల మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు కొత్తపేట నియోజకవర్గంలో 42 వేల 661 మందికి గాను 18 కోట్ల 17 లక్షల 5 వేల రూపాయల నగదును పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

**హిందూపురం డిసెంబర్ 31సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి ప్రాథమిక పాఠశాల ప్రాథనోపాధయుడు రాంజీనాయక్ పదవి విరమణ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప , మాజీ మండల అధ్యక్షులు అనంద్ కుమార్ , యం. పి. డి. ఓ.నరసింహ మూర్తి , నల్లచెరువు ఇ ఓ ఆర్ డి శకుంతల,మండల విద్యాధికారులు నాగరాజునాయక్, కుళ్లాయప్ప, రిటైర్డ్ యూనియన్ నాయకులు నాగ సాయి నాథ్ , శ్రీనివాస్ రెడ్డి, విజయ్ శేఖర్, రాందాస్ నాయక్, సురేషబాబు, ఇస్మాయిల్ ఖాన్, హిదాయాతుల్లా ఖాన్, వంశీకృష్ణ, అలాగే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది.




## హొళగుంద - హెబ్బూరు కొట్టాల క్యాంపు రోడ్డును

# నాణ్యతతో పూర్తి చేయండి

## - కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే బి. విరుపాక్షి సూచన

**హొలగుంద డిసెంబర్ 31 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లోని హొలగుంద మండలంలో హొళగుంద - హెబ్బూరు కొట్టాల క్యాంపు రోడ్డును మంగళవారం ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి విరుపాక్షి పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన రోడ్డు పనులను పరిశీలించి కాంట్రాక్టర్ తో రోడ్డు యొక్క నాణ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కాంట్రాక్టర్ రోడ్డు పనులలో భాగంగా నాణ్యతతో రోడ్డును నిర్మించాలని అలాగే త్వరితగతిన పూర్తి చేసి రాకపోకల కు ఎలాంటి అంతరాయం రాకుండా చూడాలన్నారు. అలాగే నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం మరికొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని, గెలిచి ఆరు నెలలు గడిచిన ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పథకాలను ప్రజలకు అందివ్వని కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీ వల్ల వైకాపా సీనియర్ నాయకులు హొలగుంద మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తనయుడు పంపాపతి, ఎంపీటీసీ మల్లికార్జున , షేక్షావలి,యువ నాయకుడు ఎస్కే గిరి, ముదటమాగి వెంకటేష్, దుర్గాప్రసాద్,గొల్లపూడి వెంకటేష్, చాకలి శేఖర్, రామకృష్ణ, పల్లి ఈరన్న తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జమ్మలమడుగులో సచివాలయ ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు

**కడప డిసెంబర్ 31 సూర్య న్యూస్:** పెన్షన్ల పంపిణీలో ఒక్కొక్క లబ్ధిదారుడి నుంచి రూ.300లు / రూ.500లు వసూలు చేస్తున్న జమ్మలమడుగు నగర పంచాయతీ వార్డు మహిళా సంరక్షణ సచివాలయ ఉద్యోగిని యం. భారతి భాయిని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ కె.వెంకట్రామి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెరిఫికేషన్ లో పెన్షన్ తీసేస్తారంటూ.. లబ్దిదారులను భయపెడుతూ.. ఒక్కొక్క లబ్దిదారుడి నుంచి రూ.300లు / రూ.500లు వసూలు చేస్తున్నట్లు జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు అందడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా యంత్రాంగం ఆ ప్రకటనలో హెచ్చరించింది.



## టీడీపీ సభ్యత్వం రాష్ట్రంలోనే....

# నెంబర్ వన్ స్తానం

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలో 16 వార్డుల్లో అధిక శాతం టీడీపీ సభ్యత్ నమోదు అయంది .ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాలు తో పట్టణ మైనారిటీ నాయకులు smd వహీద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రజలు స్వచ్ఛంద తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి.తన తండ్రి స్వర్గీయ మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి ఆశయాలు తో అహర్నిశలు ప్రజల కోసం కృషి చేస్తూ ఎమ్మిగనూరు ను అభివృద్ధి బాటలో తీసుకొచ్చారని వారు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నియోజ కవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజా మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి కృషి ఫలితమే అని చెప్పడం లో అతిశయోక్తికాదు..రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు.రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ప్రతి కుటుంబానికి వక భరోసా కల్పించే దిశలో 100 రూపాయల సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం హర్షణీయం అని అనేక మంది ప్రజలు స్పష్టంచేశారు..రాష్ట్రంలో నే ఎమ్మిగనూరు నియోజకవర్గం టీడీపీ సభ్యత్వ నమోదు లో నెంబర్ వన్ క్యాటగిరి సొంతం చేసుకోవడం పై టీడీపీ నాయకులు ఖలీల్.. సాజిద్ .కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ .కార్యక్రమాలే దినికి నిదర్శనం మున్సిపల్ కౌన్సిలర్ వహీద్ తెలిపారు.



## సాక్షాత్తు ముక్కోటి వైకుంఠంమే...

# లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం


**గుంతకల్లు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** ఈ కలియుగంలో వెలసిన వైకుంఠం సకల దేవాను దేవతలు దర్శించు మోక్షద్వారం ఉ.5:30 నుండి భక్తులకు (గడప) దర్శనం ఈ దేవస్థానానికే భక్తులకు ఉత్తర ద్వారం ప్రవేశం ఉండడం ప్రత్యేకత31.12.24 కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ధనుర్మాసం ఎంతో విశేషంగా పూజలో బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవలు తో పాటు భక్తులు ప్రజలుకళ్యాణాలు హోమాలు వ్రతాలు దేవస్థానం నందు జరిపించుకోవటానికి వీలు కలిగించామని అందరూ గమనించి స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుచూ మహా వైభవంగా 10.01.2025 శుక్రవార ముక్కోటి వైకుంఠ ఏకాదశి జరుగుచున్నదని భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైకుంఠంలో శ్రీమహావిష్ణువు మహాలక్ష్మి వార్లు ఈ కలియుగంలో వైకుంఠనాతలై శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వార్లు దర్శన భాగ్యం మనందరి అదృష్టం ఎన్నో జన్మల చేసిన పుణ్యం గా భావించి ఎక్కడ చూడని దేవాను దేవతలు దర్శించు రాత్రి 12 గం.నుండి ఉ 5 గం.ల వరకు సం"5 గం మాత్రమే తెరచు మోక్షద్వారం స్వామి అమ్మవారి దర్శించు మోక్ష ద్వారం భక్తులకు స్వామి అమ్మవారి దర్శనం అనంతరం ఉ.5.30.ని. నుండి ఈ (గడప )దర్శనం మహాభాగ్యం మరొక ప్రత్యేకత ఈ దేవస్థానానికి ఉత్తర ద్వారం ఉండడం భక్తులకు ప్రజలకు వైకుంఠ ఉత్తర ద్వారం ప్రవేశం దర్శనం ఉంటుందనిఇప్పటివరకు దేవస్థానం అభివృద్ధి లో భాగస్వాములు అయినవారు అన్నప్రసాద వితరణలో అన్నదాన సేవకు విరాళాలు అందించిన అందరికీ ధన్యవాదాలు ఈ దైవ పుణ్యకార్యంలో స్వామి అమ్మవారి భక్తులు అందరూ భాగస్వాములు కావాలని మనసారా ప్రార్థిస్తూఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు తెలియజేశారు.



# రెడ్డీస్ సంక్షేమ సమైక్య నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్:** మండల పరిధిలోని అశోక్ రెడ్డి షోరూమ్ లో నిర్వహించిన రెడ్డీస్ సంక్షేమ సమైక్య నూతన క్యాలెండర్, డైరీలను మంగళవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు రెడ్డి సంఘం నాయకులు గజ మాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్డీస్ సంక్షేమ సమైక్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన రెడ్డి సంఘ నాయకులకు అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు మతాలకు పెద్దపీట వేసిందని అన్ని కులాల మద్దతుతో మీ అందరి ఆశీస్సులతో ఈ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిపించిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నియోజకవర్గంలో పేద ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. రెడ్డి భవనం కొరకు





నా పూర్తి సాయ సహకారాలు అందిస్తానన్నారు. 2024 సంవత్సరాన్ని వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఈ నూతన సంవత్సరంలో పినపాక నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వారి జీవితంలో కొత్త వెలుగులు నిండాలని మరొకసారి ప్రజలందరికీ అడ్వాన్స్ నూ తన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర^మంలో రెడ్డి సంఘం అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సెక్రటరీ ఆలేటి అశోక్ రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, (బిఎస్ఎన్ఎల్) జాయింట్ సెక్రెటరీ శ్యామల అశోక్ రెడ్డి, రామిరెడ్డి, నరేందర్ రెడ్డి, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కొరపాటి సౌజన్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అయితన బోయిన సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన


# 38 వార్డు ఇంచార్జ్,దే రెడ్డి శివ నాగిరెడ్డి

**నంద్యాల డిసెంబర్ 31సూర్య న్యూస్** 2025 నూతన సంవత్సర సందర్భంగా నను కలిసేందుకు వస్తున్న వార్డు ప్రజలకు నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలకు బదులు



నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్ ఇస్తే చాలా సంతోషిస్తానని 38 వార్డు ఇంచార్జ్ దేరెడ్డి శివ నాగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుష్ప గుచ్చాలు, శాలువాలు, జ్ఞాపికల ను తీసుకురావద్దన్నారు. తనపై వార్డు ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలవడమే తనకు మరిచిపోలేని జ్ఞాపకమన్నారు,ఇకపై తనను కలిసేందుకు వచ్చేవారు ఏమీ తీసుకురాకపోయినా ఫర్వాలేదని అన్నారు. మన యువ నాయకులు NMD ఫిరోజ్ సూచన మేరకు ఏదో ఒకటి ఫార్మాలిటీగా తీసుకొనిరావాలని విద్యార్థులకు పనికొచ్చే నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్ తీసుకొని రావాలని కోరారు.దయచేసి 38వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు అందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు.

# ఎన్.టి.ఆర్.భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో



**ఆత్రేయపురం డిశంబర్ 31సూర్య న్యూస్** మండల పరిధిలో ని బొబ్బర్లంక గ్రామములో ఎన్.టి. ఆర్. భరోసా పించనులు ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ లబ్దిదారుని ఇంటి వెళ్ళి గ్రామ ప్రజా ప్రతినిధుల సమక్ష్య ములో స్వయంగా వారికి పించన్లు పంపిణీ చేసారు.అదే విధంగా జనవరి-2025 నెలకు సంబందించి ఆత్రేయపురం మండలానికి 9584 పించనుదారులకు రూ.3 కోట్ల 72 లక్షల పెన్షన్ నగదు పంపిణీ చేయుట జరిగినదని ఎంపిడిఓ రామన్ అన్నారు.అలాగే గత నెలలో భర్త మరణించిన వెంటనే స్పౌజ్ పించను అర్హత ఉన్న 18 మందికి ప్రభుత్వ వారి నుండి పెన్షన్ మంజూరు కాబడినదని వారికి పెంచిన అందజేయడం జరిగిందని అయన తెలిపారు.

## మతాలకతీతమైనది జ్ఞాన సముపార్జన

**మిడుతూరు డిసెంబర్ 31సూర్య న్యూస్** జ్ఞానమంటే మతాలకు అతీతమైనదని, అది సార్వజనీనమైనదని, సమస్త భూతకోటికి శ్రేయస్సును కలిగించి, అందరినీ కలిపి






ఉంచేదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, మాసాపేట గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంపై చేసిన ఉపన్యాసం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో మిడుతూరు జెడ్పీటీసీ సభ్యులు పర్వతరెడ్డి యుగంధర్ రెడ్డి, గ్రామ పెద్దలు వంగూరు రఘునాథ రెడ్డి, కాల్వ రాధాకృష్ణ , పర్వత రెడ్డి శేఖర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, చంద్రారెడ్డి, పి.జనార్ధన రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కమతం జ్యోతి, సాయి వరరత్నంతో పాటు స్థానిక భజన మండలి సభ్యులు, సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే టీడీపీ లక్ష్యంతో ప్రారంభించిన డ్వాక్రా సంఘాలకు పూర్వవైభవం తీసుకొస్తాం

**ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**ఏపీ విప్, ఎమ్మెల్యే శ్ తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 31 సూర్య న్యూస్** డ్వాక్రా సభ్యురాలకు ప్రభుత్వ పథకాలు అందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం



ముందడుగు వేస్తోందని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో మెప్మా సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. డ్వాక్రా సంఘాల ఏర్పాటు.. మహిళా కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మహిళలను శక్తివంతులుగా చేయడాని.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తున్నామని వివరించారు. క్రమబద్ధమైన సమావేశాలు, పొదుపు అంతర్గత అప్పులు, క్రమబద్ధమైన చెల్లింపులు, పుస్తక నిర్వహణతోపాటు సంఘాల బలోపేతంతో ఆర్థిక స్వావలంబనకు అవకాశం ఉంటుందన్నారు.మహిళల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొంది ంచడానికి మెప్మా బజార్లు ఎంతో దోహదం చేస్తాయన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీకి రుణాలను అందించడమే కాకుండా, రుణాలను పొందిన మహిళలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి, వాటిని మెప్మా అర్బన్ బజార్ ల ద్వారా అతి తక్కువ ధరలకే విక్రయించి, లాభాలను సాధించడం ద్వారా మహిళలు ఆర్థిక అక్షరాస్యతను సాధించవచ్చునన్నారు. దీనికి సహకరించే విధంగా అధికారులు కూడా వారి పాత్ర పోషించాలని సూచించారు. గతంలో చంద్రబాబు నాయుడు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లో మీ ఉత్పత్తులను విక్రయింపజేసిన విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేసారు.

# వివాదాస్పద స్థల వివాదం ముగిసినట్లేనా..!

### భూమి యజమానులు లేకపోయినా సర్వే చేసిన అధికారులు.!

### మండిపడుతున్న భూ యజమానులు...అధికారులపై మేము కోర్టుకు వెళతాం అంటున్న భూ యజమానులు

**పెనుకొండ డిసెంబర్ 31 సూర్య న్యూస్** పెనుకొండ మండల కేంద్రంలో ఏళ్ల తరబడి భూములు, స్థలాల వివాదాలు








పరిష్కారానికి నోచుకోవడంలేదు,దీంతో నిజమైన హక్కుదారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అధికారులు సర్వే చేసి రికార్డుల పరంగా భూ వివాదానికి పరిష్కారం రికార్డుల పరంగా పరిష్కారం చూపారు. కానీ ప్రస్తుత అధికారులు ఆ భూమికి సంబంధించిన రికార్డులను తారుమారు చేస్తున్నట్లు భూ యజమానులు వాపోతున్నారు. అధికారులు చేస్తున్న పాపాలు బాధితుల పాలిట శాపాలుగా మారుతున్నాయి. నిజమైన లబ్ధిదారులకు వారి భూమిపై హక్కు ఉన్నా కూడా వివాదాస్పద స్థలంగా కొంతమంది. మా స్థల వివాదంలో తలదూర్చి మమ్మల్ని చాలా ఇబ్బంది పెడుతున్నారని భూ యజమానులు మండిపడుతున్నారు.పెనుకొండ నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో ఏళ్ల తరబడి భూములు,స్థలాల వివాదాలు పరిష్కారానికి నోచుకోవడంలేదు.దీంతో నిజమైన హక్కుదారులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ ప్రస్తుత అధికారులు చేస్తున్న పాపాలు బాధితుల పాలిట శాపాలుగా మారాయి, ప్రస్తుత అధికారులు ముడుపులు తీసుకొని రికార్డులు కూడా ట్యాంపరింగ్ చేసి తారుమారు చేయాలని చూస్తున్నట్లు ఆరోపణలు కూడా లేకపోలేదు.ఎంతో విలువైన స్థలాలు, భూముల వివాదాల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ సంవత్సరాల తరబడి తిరిగినా పరిష్కారం కాక కొంతమంది కోర్టులను కూడా ఆశ్రయించారు.సమస్యను గతంలో అధికారులు సమస్యను పరిష్కరించారు. కానీ ఇప్పటి అధికారులు మాత్రం రాజకీయ నాయకుల అండదండలతో ఆ భూ సమస్యను రిపీట్ చేస్తూ సాధ్యం పోస్తున్నారని మండిపడుతున్న భూ యజమానులు,పెనుకొండ పట్టణంలోని కోనాపురం,కొండాపురం, గ్రామాల కు వెళ్లే రోడ్డును రాజకీయం చేసి ప్రస్తుతం పని చేస్తున్న రెవిన్యూ



అధికారులతో కుమ్మక్కై విలువైన తలంపై కన్ను పడింది.అది మరింత జటిలమవుతోంది. కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల ఆ భూమి వివాదంలో చొరబడి సమస్యను తీవ్రం చేస్తున్నట్లు సమాచారం.? ఒరిజినల్ పట్టాదారులపై గత కొన్ని నెలల క్రితం నుండి ఆ స్థల హక్కుదారుడు నుంచి క్రయావిక్రాలు జరిగాయి. అయితే అదే స్థలాన్ని పూర్వీకుల ద్వారా నాకు హక్కు ఉందని కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడితో అధికారులు బండి జాడు ఈ స్థలంలో ఉందంటూ ఆ రోడ్డు వదలాలని మా తాతల ముత్తాతల కాలం నుండి ఉన్న భూమిలో మూడు మీటర్లు రోడ్డు ఉంది. గతంలో అధికారులు కూడా సర్వే చేసి లిఖితపూర్వకంగా చట్ట ప్రకారం ధ్రువీకరించారు.కానీ పూర్వం స్కెచ్ లో 3 మీటర్లు ఉన్నా కూడా నేను 20 అడుగుల రోడ్డును వదిలాను కానీ ఇప్పటి రెవెన్యూ అధికారులు మేము ఎక్కడ రోడ్డు వదలమంటే అక్కడ రోడ్డు వదలాలంటూ మాపై హుకుం జారీ చేస్తున్నారు.ఇది ఎంతవరకు సమంజసం మా సొంత పట్టా భూమి లో అధికారుల జోక్యం ఎంతవరకు న్యాయమని భూ యజమానులు వాపోతున్నారు.హద్దుల విషయంలో వివాదం,రోడ్డులో మరో స్థలం హద్దుల విషయంలో కొంతమంది మధ్య వివాదం కొనసాగుతోంది.కొనుగోలు చేసిన వారిలో ఒక వ్యక్తి ప్రధాన రహదారి వైపు ఎక్కువ స్థలాన్ని ఆక్రమించుకున్నాడు, తనకు చేసిన రిజిస్ట్రేషన్‌లో కొలతల ప్రకారం స్థలానికి హద్దులు ఏర్పాటు చేసుకున్నట్లు చెబుతు న్నాడు, ఆ స్థలం పక్కన అందులో భాగమైన స్థలాన్ని కొనుగోలు చేసిన వారికి ప్రధాన రహదారి వైపు వెడల్పు తగ్గిపోయింది. దీంతో స్థలం విలువ తగ్గిపోవడంతో వివాదం ఏర్పడింది. ఈక్రమంలో అధికార రాజకీయ పార్టీలకు చెందిన కొందరు పెద్దలు ఆ స్థలం వివాదాన్ని పరిష్కరిస్తామని రంగంలోకి దిగారు. రెవెన్యూ అధికారులు మాత్రం అత్యుత్సాహంతో సంబంధిత భూ యజమానులు లేకపోయినా సర్వే చేశారు. మరి ఆ స్థల వివాదం ముగిసినట్లేనా.? కానీ ఆ భూమి యజమాని మాత్రం మేము హైకోర్టుకి అప్పిలు చేస్తామని మేము లేకపోయినా మా భూమిలో కొలతలు వేసారని ఆ అధికారులపై కోర్టుకు వెళతామని అంటున్నారు. మరి ఈ భూమికి సంబంధించిన వివాదం అధికారుల తప్పిదమా.? లేక మరెవరిదైనా హస్తం ఉన్నదా.? అధికారులే తేల్చాల్సి ఉంది. వేచి చూడాలి మరి...

### నాగలూటి వెంకటాపురం ప్రాంతాలను పరిశీలించిన ఈఓ ఎం. శ్రీనివాసరావు

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 31 సూర్య న్యూస్** ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహింపబడనున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు






వేలాది మంది పాదయాత్రతో కూడా శ్రీశైలాన్ని చేరుకుంటారు. ఇందులో భాగంగా మంగళవారం కార్యనిర్వహణాధి కారి ఎం. శ్రీనివాసరావు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వెంకటాపురం -నాగలూటి ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగలూటి వద్ద జంగిల్ క్లియరెన్స్ చేయాలని తెలిపారు. నాగలూటి తదితర ప్రదేశాలలో గత సంవత్సరం కంటే అధికంగా పైపె పెండాల్స్ వేయాలన్నారు. నాగలూటి వద్దగల వీరభద్రస్వామి ఆలయానికి రంగులు వేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.గత సంవత్సరం కంటే కూడా అధికసంఖ్యలో వాటర్యంకర్లను పంపాలని నీటిసరఫరా విభాగాన్ని ఆదేశించారు. నాగలూటి తదితర ప్రాంతాలలో అన్నదానం చేస్తున్న భక్తబృందాలకు దేవస్థానం పక్షాన పూర్తి సహాయసహకారాలను అందించాలన్నారు. అలాగే జనరేటర్లు ఏర్పాటు చేసి తాత్కాలిక విద్యుద్దీకరణ పనులు కూడా చేపట్టాలని ఇంజనీరింగ్ అదికారులను ఆదేశించారు. నాగలూటివద్ద పుష్కరిణిని మరియు భావిని శుభ్రపరిచి భక్తులకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఈ ప్రదేశాలలో తాత్కాలిక శౌచాలయాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ పనులన్నీ ఫిబ్రవరి మొదటివారంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. మురళీబాలకృష్ణ, ఎం.నరసింహారెడ్డి, సివిల్ మరియు ఎలక్ట్రికల్ విభాగపు ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, పి.చంద్రశేఖరశాస్త్రి, పి.వి.సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ ఇంజనీరు రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వృత్తిలో నైపుణ్యత పెంపొందించుకోవాలి

**: ఏడిజె కంపల్లె శైలజ**

**హిందూపురం డిసెంబర్ 31సూర్య న్యూస్ :** వృత్తిలో నైపుణ్యతను పెంపొందించుకొని రాణించాలని స్థానిక అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ సూచించారు. మంగళవారం స్థానిక




కోర్టు ఆవరణలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ న్యాయ వాది అశ్వర్థ నారాయ ణరెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డీజే తో పాటు సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జిలు రాజ్యలక్ష్మి, లలితా లక్ష్మి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుకుమార్, ఏపీపీ ఇందాద్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి తదితరులు అశ్వర్థ నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏ డీ జే మాట్లాడుతూ 30 ఏళ్ల న్యాయవాద వృత్తిలో అశ్వర్థ నారాయణరెడ్డి ఎంతోమంది జూనియర్ న్యాయవాదులకు వృత్తిపరంగా చేదోడు వాదోడుగా నిలబడటం అభినందనీయమన్నారు. మంచి లక్షణాలను అలవర్చుకుని వృత్తిలో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అశ్వర్థ నారాయణరెడ్డి సూచించిన మంచి మార్గంలో జూనియర్ న్యాయవాదులు ముందుకెళ్లి ఆదర్శవంతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శన్, శివశంకర్, నాగరాజు రెడ్డి, వన్నెరప్ప, రామచంద్రప్ప, సిద్ధా, కృష్ణమూర్తి, రకీబ్, త్రివేణి రెడ్డి, కళావతి, నవేరా, తదితరులు పాల్గొన్నారు.


# మా బంగార్రాజు అంటూ ఎమ్మెల్యే పులివర్తి నాని పై ప్రశంసల జల్లులు

### చనిపోయిన భర్త పెన్షన్లు భార్య కు అందించడం పై సర్వత్రా హర్షాలు

### పింఛన్ల పంపిణీలో కూటమి శ్రేణులు - అవ్వ తాతల మోములో చిరునవ్వులు...మండల క్లస్టర్ ఇన్చార్జి కొటేషన్ కుమార్

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 31 సూర్య న్యూస్:** ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లను అందుకుంటున్న అవ్వాతాతలు,







ఎమ్మెల్యే పులివర్తి నానిని ఒక్కసారిగా మా బంగార్రాజు అంటూ ప్రశంసించడం చిన్న గొట్టిగల్లు మండలంలో చర్చనీ యాంశంగా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా ఈ ఏట జనవరి ఒకటవ తేదీ బుధవారం తీసుకోవలసిన పెన్ష న్లను డిసెంబర్ 31వ తేదీ మంగళవారమే పొందడంతో అవ్వ తాతల ముఖాలల్లో చిరునవ్వుల కాంతులు చిందులేసాయి. పింఛన్లను పొందుతున్న భర్త చనిపోయిన తరువాత భార్యకు ఆ పింఛన్ అందించడం అన్నది చాలా సమస్యాత్మకం. దీర్ఘకాలికం. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్లలో తీసుకొచ్చిన నూతన వరవడి విధానాన్ని స్పౌజ్ పెన్షులను భార్యకు మరుసటి నెలకే అందించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యానికి పెన్షన్ దారులు సర్వత్రా హర్షాతి హర్షాల ను వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు పెన్షన్లను పంపిణీ చేయడంలో కూటమి శ్రేణులు పాల్గొంటుండడంతో ప్రభుత్వం పనితీరు పై ప్రజలల్లో ఇది మంచి ప్రభుత్వం అనే మార్క్ ను సమాజానికి సంకేతాలు ఇచ్చేలా చేసాయి. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్దే అభిమతంగా ప్రగతి వైపు పరుగులు తీస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని పనితీరుపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తుండడం గొప్ప విశేషంగా మారింది.

### పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన

# జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు

**మచిలీపట్నం డిసెంబర్ 31సూర్య న్యూస్ :** నూతన సంవత్సరమును పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి.

**జనవరి 1వ తేదీ భద్రతా ఏర్పాట్లు:-** కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజల



ఆనందాన్ని కాపాడడంతో పాటు వారి భద్రత ముఖ్యమని పేర్కొన్నారు. పబ్లిక్ ప్లేస్‌లలో పటిష్ఠమైన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిరోధించాలని సూచించారు. అలాగే నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బహిరంగ ప్రదేశాలలో ఎక్కువ మంది గుమిగూడి కేక్ కటింగ్ లు నిర్వహించకుండా, అధిక మొత్తంలో బాణ సంచాలు కాల్చకుండా, చూస్తూ ప్రజాజీవనానికి ఆటంకం కలగకుండా చూడాలని తెలిపారు.

**సిసిటివి కెమెరాల ఏర్పాటు:** నేరాల నియంత్రణలో సిసిటివి కెమెరాల పాత్ర అత్యంత కీలకం. ప్రతి మండల కేంద్రంలో, బహిరంగ ప్రదేశాలలో సిసిటివి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో, వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాల వద్ద యజమానులతో మాట్లాడి సీసీ కెమెరాలు అమర్చుకునేలా అవగాహన కల్పించాలి. సిసిటివి ఫుటేజీ ఉపయోగించి కేసుల విచారణను వేగవంతం చేయాలని ప్రత్యేకంగా సూచించారు.

**లోక్ అదాలత్ పనితీరు:** జిల్లాలో ఇటీవల జరిగిన లోక్ అదాలత్‌లో అధికారుల య్నెక్క అద్భుతమైన పనితీరును కొనియాడుతూ, ఇందులోని ఉత్తమ పద్ధతులను నిరంతరం కొనసాగించాలన్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, న్యాయబద్ధంగా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. చిన్న వివాదాల పరిష్కారానికి సామరస్య పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు.

**ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వక వ్యవహారం:** ప్రజలతో పోలీసుల సంబంధం మరింత పెంపొందించుకుంటూ సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలు స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణం కల్పించాలనీ, ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం పోలీసు అధికారుల ప్రధాన కర్తవ్యమని చెప్పారు.

**మహిళలు మరియు చిన్నారుల భద్రత:** మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల నైపుణ్యాన్ని పెంపొందించాలన్నారు. సున్నితమైన కేసుల విషయంలో తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి.

**గంజాయి నివారణ:** జిల్లాలో గంజాయి అక్రమ వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రధాన వాహన రవాణా మార్గాల్లో, రహదారుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి.

**రౌడీ మరియు షీట్ హోల్డర్స్ పై నిఘా:** రౌడీ షీట్ హోల్డర్స్, పాత నేరస్తులు, అనుమానితుల పై నిరంతర నిఘా ఉంచాలని, వారిని క్రమశిక్షణలో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లను క్రమక్రమంగా సామాజిక జీవితానికి చేరువ చేయడానికి కౌన్సెలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.

**సంక్రాంతి పండుగ ఏర్పాట్లు:-** రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక జూద కార్యక్రమాలను అరికట్టడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . కోడిపందాలు పేకాట గుండాట వంటి జూద క్రీడలకు బదులు గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్, కబడ్డి, వాలీబాల్ వంటి సాంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించి యువతను సన్మార్గంలో ఉంచాలి.

**మద్యం మరియు ఇసుక అక్రమ రవాణా:** మద్యం అక్రమ రవాణాపై నిరంతరం దాడులు నిర్వహించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. ఇసుక అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

**సమాచార వ్యవస్థ బలోపేతం:-** సమాచార సేకరణలో స్థానిక పౌరుల భాగస్వామ్యాన్ని పెంచాలని, పోలీసుల సమాచార నెట్వర్క్‌ను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలను సమాచార సాధనంగా వినియోగించుకోవాలని ఆదేశించారు.

**రహదారి ప్రమాదాల నివారణ:** రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతూ నిరంతరం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బారికేడ్స్, రేడియం స్టిక్కర్స్ తో కూడిన డ్రమ్ములు ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, అలాగే జిల్లాలో ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.

**సైబర్ నేరాలు మరియు సామాజిక మాధ్యమాల వినియోగం పై అవగాహన:** నానాటికి పెరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించాలని, ఆన్లైన్ మోసాల, సైబర్ నేరాల బారిన ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో క్షుణ్ణంగా వివరించి సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను కళాశాలలో, విద్యాలయాలలో యువతకు వివరించాలని కోరారు.

# క్యాన్సర్ బాధితురాలు పరామర్శ

### అభాగ్యులకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆర్థిక సహాయం

### సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపు

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 31 సూర్య న్యూస్:** క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళలు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరామర్శించారు. కోన



శ్రీవిద్య ఇద్దరు పిల్లలతో జండా పంజా రోడ్ లో 20 ఏళ్ల నుంచి నివసిస్తూ ఉంటున్నారు. ఆమె భర్త 2012లో ఒక ట్రైన్ యాక్సిడెంట్ లో మృతి చెందారు. ఒక సంవత్సరం నుంచి కోన శ్రీవిద్య తీవ్రమైన క్యాన్సర్ తో బాధపడుతున్నారు. తినడానికి తిండి.. కట్టుకోవడానికి సరైన బట్ట లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఎవరు సహాయం చేయడానికి ముందుకు రావట్లేదు. మీడియా ప్రతినిధులు ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హుటాహుటిన వచ్చి కోన శ్రీవిద్య కి ఆర్థిక సహాయం, ఆమె పిల్లలకు బట్టలు అందజేశారు. అంతేకాకుండా కోన శ్రీవిద్య ఆరోగ్యానికి సంబంధించి సహాయం అందించడానికి ఏమాత్రం వెనకాడ బోమని ఆయన తెలియజేశారు. కోన శ్రీ విద్య కొడుకు 23 సంవత్సరాలు మానసిక స్థితి మెదడు సరిగ్గా ఎదగలేని పరిస్థితి ఆ కుర్రాడికి సంబంధించి కూడా సహాయం అందిస్తానని స్పాట్లోనే సంబంధిత అధికారులకు వారి కుటుంబానికి ఏ సహాయం కావాలో ఆ సహాయం చేయమని ఆజ్ఞాపించగా వాళ్లు కూడా కోన శ్రీవిద్య సహాయం అందించే దిశగా పనులు ముమ్మరం చేశారు. న్యూ ఇయర్ ఇలా ఒక మనిషికి సహాయం అందిస్తూ స్టార్ట్ చేయడం చాలా ఆనందకరమని, అలాగే ఎవరైతే న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కు డబ్బులు వెచ్చిస్తారో ఇటువంటి వాళ్లకి సహాయం చేస్తే ఆ డబ్బుకి విలువ ఉంటుందని ఆయన తెలిపారు. అనూప్ జైన్, పిల్లి శ్యామ్, చాపల చిన్నరాజు, జైన్ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### రైతన్న పంటలకు గిట్టుబాటు ధరలు అందించడమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 31 సూర్య న్యూస్**









మండలం లో రెడ్డిపల్లి పంచాయతీలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రైతుల పంటకు గిట్టుబాటు ధర అందించి వారిని సంతోషంగా ఉంచడం మా కూటమి లక్ష్యమన్నారు. స్థానిక సమస్యలను వినడం, అధికారులతో చర్చించి పరిష్కారం చూపడమే మా పని అన్నారు. 2014-2019 నాటి చంద్రబాబు పాలనలో స్వర్ణయుగం రాజ్యమేలిందని, రైతులకు బిందు సేద్యం, స్ప్రింకర్లు 90 % సబ్సిడీతో ట్రాక్టర్లు 50% సబ్సిడీ తో అందజేశామని సూక్ష్మ పోషక ఎరువులు నవధాన్యాలను ఉచితంగా అందజేసి, ప్రతి రైతు కుటుంబాలను ఆదుకున్న ఘనత టిడిపి ప్రభుత్వం అని . ఇకపై కూడా డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింకర్లు ,ట్రాక్టర్లను అందించే దిశగా కృషి చేస్తామన్నారు. డ్రోన్ సాంకేతికత ద్వారా పంటలపై రసాయన మందులు పిచికారి చేసే విధానం, తైవాన్ పంపుల ఉపయోగం వంటి వాటిని పరిశీలించి, సబ్సిడీ ద్వారా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామని రైతన్నల మేలుకోసం మా కూటమి ఎల్లప్పుడూ మీతో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు దాసరి సునీత ,జిల్లా వ్యవసాయధికారిని ఉమామహేశరమ్మ , కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మల్లీశ్వరి ,వ్యవసాయశాఖ ఏ డి రవి , పశుసం వర్ధక శాఖ ఏ డి రత్నకుమార్ , పట్టు పరిశ్రమశాఖ ఏ డి ఆంజనేయులు , తహసీల్దార్ పుణ్యవతి , మండల అభివృద్ధి అధికారి సాల్మన్ రాజ్ ,ఉద్యానశాఖ అధికారి శైలజ ,మండల కన్వీనర్ అశోక్ , బుల్లె నారాయణస్వామి , రవీంద్ర , కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### వైసిపి యువ నాయకుడు...

# దినేష్ రెడ్డి బిజెపిలో చేరిక

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 31 సూర్య న్యూస్** మండలం వైసీపీ యువ నాయకుడు దినేష్ రెడ్డి మరియు ఆయన మిత్రబృందం అనంతపురం పార్టీ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు





సందిరెడ్డి శ్రీనివాసులు మరియు ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక అవ్వడం జరిగింది ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం దేశరక్షణకు అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన పరిపాలన నచ్చి ఆయన అడుగుజాడల్లో నడవాలని అంకితభావంతో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని అన్నారు , పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన రోజు అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేరడం ఎంతో సంతోషకరమని తెలిపారు అదేవిధంగా ఆయన పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని బిజెపికి సింగనమల నియోజకవర్గం లో మరింత బలం చేకూర్చే విధంగా బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్,శింగనమల నియోజకవర్గం మెంబర్షిప్ ఇంచార్జ్ వెన్నపూస గంగ రాజేష్ , శింగనమల మండల అధ్యక్షుడు ఓబిరెడ్డి పాల్గొన్నారు.

### ప్రతిభ కి నిదర్శనం రుద్రవరం ఆదర్శ పాఠశాల

# ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు

**రుద్రవరం డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** రుద్రవరం ఆదర్శ పాఠశాల 10 వ తరగతి చదువుతున్న 7 మంది విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ అయిన ఈ ఈ ఏం. టీ మెరిట్ స్కాలర్ షిప్, ప్రిలిమ్స్ బాగా రాసి మెయిన్స్ కి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటన లో తెలిపినారు. మంగళవారంప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోయ్ మెయిన్స్ పరీక్ష, జనవరి 19 వ తేదీ నా ఉంటుంది అని అన్నారు. ఇలాంటి అవకాశం వస్తె విద్యార్థిని విద్యార్థులు అందరూ తప్పకుండా బాగా చదివి ఉన్నతంగా ఎదిగి తల్లి తండ్రులు కి, గురువు లకి మంచి పేరు తేవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయా బృందం ,నాన్ టీచింగ్ సిబ్బంది,తల్లి తండ్రులు అందరూ మెయిన్స్ ఎంపిక అయిన వారిని అభినందించారు.

### రాష్ట్రవ్యాప్తంగా పండగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా



లక్ష్మీనారాయణ మరియు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక రోజు ముందుగానే వృద్ధులకు వికలాంగులకు ఇంటి దగ్గరే పెన్షన్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ ,ఎంపీపీ దాసరి సునీత, ఎంపీడీవో సల్మాన్ రాజ్ ,కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

### కొల్లాపురమ్మ వైభోగము

# చూతుము రారండి...!

### భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి

### భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 31 సూర్య న్యూస్** మండలం లో రంగన్నగారిగడ్డ పంచాయతీ కొల్లాపురమ్మ దేవాలయంలో వెలసిన అమ్మవారి వైభోగమును నలుదిశల నుండి భక్తాదులు





వచ్చి దర్శనం చేసుకుని పునీతులు కావాలని ఆలయ ధర్మకర్తలు వల సా రెడ్డి కుటుంబీకులు కోరారు. ప్రతి ఏటా నూతన దిన సంవత్సర వేడుకల సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరికీ దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నట్లు వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. అమ్మవారి సన్నిధిలో భక్తులు కోరిన కోరికలను తన కృపాకటాక్షములతో తప్పక నెరవేరుస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆనమ్మకంతోనే రాష్ట్ర నలుమూలల నుంచి తండో పతండాలుగా భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించు కుంటారని ఆలయ ధర్మకర్తలు తెలిపారు. అమ్మవారి మహిమా కృపాకటాక్షముల తోనే ఆల య ప్రాంగణంలో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశాలు కల్పించిందని అన్నారు.

**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తా....!** కొల్లాపురమ్మను దర్శించడానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా దర్శన ఏర్పాట్లు, అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నట్లు వలసా రెడ్డి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. కోలాటాలు చెక్కభజనలు బాజా భజంత్రీలుతో భక్తి పారవశ్యంతో మునిపోయేలా అమ్మవారి సన్నిధిని నూతన శోభతో అలంకారప్రాయంగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు చేసారు. అంతేకాకుండా భక్తుల కోరిన కోర్కెలను తీర్చే కొంగుబంగారంగా ఉన్న కొల్లాపురమ్మ ను దర్శించి పునీతులు కావాలని వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి ప్రజలందరికి ఆహ్వానం పలికారు. అంతేకాకుండా కొల్లాపూర్మ అమ్మవారు నీ దర్శించుకోవడానికి చిత్తూరు ఉమ్మడి జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మల్లెనిపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

**గుంతకల్లు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మల్లెనిపల్లి గ్రామము ఎస్సీ కాలనీలో అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీ



ల్దార్ రామదేవి పౌరహక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎండో మెంట్ అధికారి ,సాంఘిక సంక్షేమ శాఖ వారు, ఏపిఎం , ఏపీఎస్పీడీసీఎల్ రూరల్ ఏయి తో పాటు సచివాలయసిబ్బంది,వివిధశాఖల అధికారులు మల్లేనిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేతన్న లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి:మోదుముడి

**పెడన డిసెంబర్ 31సూర్య న్యూస్ :** నేతన్నలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు కోరారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక సర్వోదయ సొసైటీ లో మంగళవారం ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ చేనేత పై జీఎస్టీ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఏపీ చేనేత కార్మికుల సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేసిందని అన్నారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్రమాజి అధ్యక్షుడుకట్టా. హేమ సుందర రావు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా నేతన్నలు రాతలు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతను పరిరక్షించుకోవడానికి కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్మికులకు పని కల్పించే చేనేత సహకార సంఘాలు సంక్షోభంలో కూరుకుపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత కార్మికుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయిందన్నారు. కూటమి నాయకులు చేనేత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏపీ చేనేత కార్మిక సంఘం గత 16 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కోదాటి. నారాయణరావు, పెడన నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పేరిశెట్టి. ఉమా కాంతా రావు, పెడన సిపిఐ కార్యదర్శి బూషం. బాల సుబ్రమణ్యం,తుమ్మా. చిన కొండయ్య, బళ్ళ. గురునాథరావు,కుర్మా. విగ్నేశ్వర రావు పడవల కోటిలింగం , బట్ట. రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 31 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం నుంచి తిరుపతి, విశాఖపట్నంకు ఏపీఎస్ఆర్టీసీ నూతన సర్వీసులను ప్రారంభించిన శాసన సభ్యులు కృష్ణప్రసాదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఎన్నికల హామీల అమల్లో భాగంగా వచ్చే ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోందని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీం పట్నంలోని ఆర్టీసీ బస్ డిపోలో ఇబ్రహీంపట్నం నుంచి తిరుపతి, కొండపల్లి నుంచి విశాఖపట్నంకు నడిపే రెండు నూతన బస్సు సర్వీసులను శాసనసభ్యులు కృష్ణప్రసాదు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందన్నారు. కర్ణాటకలో, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా అక్కడి ప్రజా రవాణా సంస్థలు కొంత ఇబ్బందుల్లో పడ్డాయన్నారు. మన రాష్ట్రంలో కూడా అమలు కానున్న ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళా సోదరీమణులు అవసరమైన మేరకే వాడుకోవాలన్నారు. అనవసరంగా బస్సుల్లో ప్రయాణం చేస్తే అది మన సంస్థకు, మన రాష్ట్రానికి కూడా నష్టమన్నారు. ఏపీఎస్ఆర్టీసీపై కొన్ని లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. అన్న ఎన్టీ రామారావు కిలో రెండు రూపాయలకు బియ్యం పథకాన్ని






అమలు చేస్తే దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆ పథకాన్ని ఎన్నో రాష్ట్రాలు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నాయన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం ఏదైనా పథకం అమలు చేస్తే దాన్ని అవసరం మేరకు సద్వినియోగం చేసుకోవాలి తప్పితే దుర్వినియోగం చేసుకోకూడదన్నారు. దానివల్ల ఆనతి కాలంలోనే ఆ పథకం అటకెక్కె అవకాశం ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా విజయవంతం కావాలని, దీని వల్ల ఆర్టీసీకి మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి, వాణిజ్య రాజధాని అయిన విశాఖపట్నంకు ఇక్కడి నుంచి నడుపుతున్న ఆర్టీసీ సర్వీసులు విజయవంతంగా కావాలన్నారు. ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి ఈ సర్వీసులు శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. ఇబ్రహీంపట్నం డిపో ప్రయాణికులకు అత్యుత్తమ సేవలందించడంలో ఎన్టీఆర్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నందుకు డిపో మేనేజర్ ని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే పనితీరును కనబరుస్తూ మరింత మెరుగైన సేవలు అందించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు కి ఘన స్వాగతం లభించింది. శాలువాలు కప్పి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు 2025



**గుంతకల్లు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ టి.జయన్న విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత సంవత్సరం చేదు జ్ఞాపకాలు ను వదిలేసి నూతన సంవత్సర కొత్త ఆలోచనలు కొత్త ఆశయాలు తో ముందుకు వెళ్ళాలని సూచించారు. అనంతరం డిగ్రీ విద్యార్థులు కూడా ప్రసంగిస్తూ కొత్త సంవత్సరం కొత్త అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. విద్యార్థులందరు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు అందుబాటులో ఉండలేను

### ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ప్రకటన



**నెల్లూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్** నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు అందరికీ పేరు పేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లాలో నూతన సంవత్సర వేడుకలకు తను అందుబాటులో లేని కారణంగా ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు మీ కుటుంబ సభ్యులు నూతన సంవత్సరంలో మంచి ఆరోగ్యం , సుఖ సంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను అని చెప్పారు. ఇటీవలే గౌరవ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించగా ప్రభుత్వం వారం రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించడం తెలిసినదే ..జనవరి 1,2 తేదిలలో నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నాను అని ప్రకటించారు. ఈ రెండు రోజులు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అందుబాటులో ఉండ లేనందుకు క్షమించగలరు అని కోరారు. దయచేసి అర్థం చేసుకుంటారని విజ్ఞప్తి చేసారు.

### 2024-25 సంవత్సరానికి బిసి సేవా సహకార సొసైటి ద్వారా

## భౌతిక ఆర్థిక లక్ష్యాలను సిద్ధం కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్31సూర్య న్యూస్:** వెనుకబడిన కులాల కార్పొరేషన్ సంఘం అధ్వర్యంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్యాచరణ ప్రణాళిక కు



సంబందించి భౌతిక లక్ష్యాలు 1879 యూనిట్స్, ఆర్థిక లక్ష్యాలు రూ.52 కోట్ల 46 లక్షలతో కార్యాచరణ రూపొందించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి, మినీ డైరీ యూనిట్స్, గొర్రెలు/మేకల పెంపకం యూనిట్లు, 3 నుండి 5 మంది సభ్యులతో కూడిన సమూహ కార్యాచరణ కింద మేదర %ఃడ% కుమ్మరి/శాలివాహన్ కుటుంబాలకు ఆర్థిక సహాయం (ప్రతి సమూహానికి ) అందచేసే వివిధ కార్యక్రమాలని చేపట్టనున్నట్లు తెలిపారు.. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కార్యాచరణ ప్రణాళిక, టైమ్ లైన్స్ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో స్వయం ఉపాధి కార్యకలాపాలు కింద ప్రస్తుత 2024–25 ఆర్థిక సంవత్సరానికి 1229 యూనిట్స్ ఏర్పాటుకు మూడు స్లాబ్స్ కింద రూ.23 కోట్ల 32 లక్షల ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50% , %ఝాదీజజఖీజ% సబ్సిడీ 50% కింద ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు. స్వయం ఉపాధి పథకాన్ని (%ూదీవీమీ%) (ఆన్‌లైన్ బెనిఫియరీ మేనేజ్‌మెంట్ %ఃడ% మానిటరింగ్ సిస్టమ్) ద్వారా 3 స్లాబ్స్ లలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలియ చేశారు. 1వ స్లాబ్ రూ. 2.00 లక్షల వరకు, 2వ స్లాబ్ రూ.2.00 లక్షల నుండి రూ.3.00 లక్షలు మరియు 3 వ స్లాబ్ కింద యూనిట్ ఖరీదు రూ.3 లక్షల నుంచి రూ.5.00 లక్షల వరకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు మార్గదర్శకాలు, సమయ షెడ్యూల్ మరియు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ పోర్టల్ వివరాలు త్వరలో తెలియ చెయడం జరుగుతుందని కలెక్టరు వెల్లడించారు.

### రామలింగాపురం బిజెపి మండల అధ్యక్షుడిగా

## అడపాల మదన్ సాయి రెడ్డి



**నెల్లూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** రామలింగాపురం మండల బిజెపి కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ భాస్కర్ గౌడ్ మరియు మండల ఆర్ వో యరబోలు రాజేష్ మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించి, కిరణ్ కుమార్ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో అడపాల మదన్ సాయిరెడ్డిని ఏకగ్రీవంగా రామలింగ పురం మండలం (1,2,12,17,18,19) డివిజన్ల) అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగినది పై కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి , కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ , మండల ఇన్చార్జి దాసరి రాజేంద్రప్రసాద్, మాజీ మండలాధ్యక్షుడు చిలకపాటీ శ్రీనివాసుల, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని, చిలకల ప్రవీణారెడ్డి గంటా విజయశ్రీ , సుమతి,సుబ్బారావు మురళి రాధాకృష్ణారెడ్డి సునీల్ రెడ్డి నారాయణ, వినోద్ ముని సురేష్ లోకేష్,,మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని...

# పెంపొందించుకోవాలి : ఎంఈఓ

**నందవరం డిసెంబర్ 31 సూర్య న్యూస్** విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, ప్రజ్ఞా పాటవాలను వెలికి తీయడమే కాకుండా విద్యార్థులలో విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించాలని నందవరం మండలవిద్యాధికారి–2రఘునాథ్, నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు మండలంలోని నందవరం,ముగతి, నాగలదిన్నె, కనకవీడు, కెజిబివి ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. విద్యార్థులు తక్కువ ఖర్చుతో తయారుచసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో నుండి 3 ప్రాజెక్టులను జిల్లాస్థాయికి ఎంపికచేశారు. విద్యార్థుల వ్యక్తిగత విభాగం సంబంధించి నందవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన గాలి,పొగ శుభ్రం చేసే విధానం, గ్రూపు ప్రాజెక్టు సంబంధించి ముగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన పవన విద్యుత్తు, ఉపాధ్యాయ కేటగిరి కింద నాగలదిన్నె ఉన్నత పాఠశాల నుండి ఎంపికచేశారు. మండల స్థాయిలో ఎంపికైన సైన్స్ ఎగ్జిబిట్లను జనవరి 3 వతేది జిల్లా స్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనలో తమ ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించాలనీ మండల విద్యాధికారి రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి2 రఘునాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈరన్న, శ్రీనివాసులు, ఎల్లప్ప, సత్యన్న, జయన్న, ఎల్లప్ప, సూర్యనారాయణ, కేశవయ్య, గురుప్రసాద్,విద్యార్థినీ విద్యార్థులు , పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్‌ను

## ఆవిష్కరించిన మండల అధికారులు







**హిందూపురం డిసెంబర్ 31సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సూర్య వెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా చిల్మత్తూర్ ఇండియన్ గ్యాస్ ప్రొరైటర్ రామాంజనేయులు ఆవిష్కరణ గావించారు, లేపాక్షి మండల విద్యాధికారి నాగరాజ్ నాయక్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్య మాట్లాడుతూ సూర్య వెలుగు దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు న్యాయం చేసే విధంగా పోరాటం జరుగుతోందని ఇలాంటి పత్రికలు. సమాజానికి ఎంతో అవసరమని ఆమె కొనియాడారు. అదేవిధంగా నాగరాజు నాయక్ మండల విద్యాధికారి మాట్లాడుతూ సూర్య వెలుగు దినపత్రిక అంచలంచలుగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభివృద్ధి నాగరాజు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ పీఎం వట్టెన్న, మాజీ జెడ్పిటిసి రామాంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నీలగిరి సంఘం మండలం బిజెపి అధ్యక్షులుగా మల్లి రవి

**నెల్లూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నీలగిరి సంఘం (34,35,36,37,38, డివిజన్ల ) మండలాధ్యక్షులుగా



రెండోసారి మల్లి రవి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లీ రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను రెండోసారి కూడా మండలాధ్యక్షుడుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తన ఎంపికకు సహకరించిన మండలంలోని బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంపులూరు భాస్కర్ గౌడ్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు యాకసిరి పణి రాజు, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు రాజేంద్రప్రసాద్ ,రాహుల్, రమేష్, రాజేష్,రాజశేఖర్,మల్లిఖార్జున్ ,మధు,ప్రదీప్, వెంకట స్వామి,నారాయణ, గురవయ్య,కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు 2025


## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్**



**రాజమహేంద్రవరం సిటీ డిసెంబర్ 31సూర్య న్యూస్:** 2025 నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జీవితంలో అందరం విజయం వైపు అడుగులు వేయాలని, ఈ నూతన సంవత్సరంలో మీరు కోరుకున్న ప్రతి కల నెరవేరాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.

## నేడు తెదేపా కార్యాలయంలో నూతన సంవసరం వేడుకలు



**ఆలూరు డిసెంబర్ 31 సూర్య న్యూస్ :** నేడు నూతన వేడుకలను ఆలూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తల నడుమ ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ నూతన నూతన సంవత్సరనికి స్వాగతం పలుకుతూ భారీ కేకును కట్ చేస్తున్నట్లు బెట్టింగ్ రాజ్ విలేకరులకు తెలిపారు. కావున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు. నేడు ఉదయం 10 గంటలకు పార్టీ కార్యకర్తలకు ప్రజలకు వీరభద్ర గౌడ్ అందుబాటులో ఉంటారని ఐ టిడిపి నాయకుడు బెట్టింగ్ రాజ్ తెలిపారు.

## ఎస్సీ కులగణనపై 7వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

**: జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ**

**కృష్ణా బ్యూరో డిసెంబరు 31సూర్య న్యూస్ :** ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్



డి.కే.బాలాజీ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పదవి విరమణ చేసిన...
# ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**గుంతకల్ డిసెంబర్ 31సూర్య న్యూస్** గుంతకల్ మండలం నాగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన బాబా



ఫక్రుద్దీన్ ని ఉపాధ్యాయులు, పాత్రికేయులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నస్థానం నుంచి ఉన్నతమైన స్థానానికి చేర్చే దైవమే ఉపాధ్యాయుడు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర కొందరు మాత్రం బడికి వచ్చామా వెళ్ళామా అన్నట్టు ఉంటారు. వృత్తి బాధ్యత నిర్వర్తించడాన్నే భారంగా భావిస్తుంటారు. కానీ ఆయనకు మాత్రం వృత్తి కన్నా విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం అంటారు. వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చరు. తండ్రి ని కోల్పోయి చదువుకు దూరంగా ఉన్న విద్యార్థులకు అండగా ఉంటూ వారు డిగ్రీ చదివే వరకు తోడుగా వున్నారని మాకు గురువు మాత్రమే కాదు దేవుడు అంటు పూర్వ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ తోటి ఉపాధ్యాయులు లెజెండ్ గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నాగసముద్రం జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు, పాత్రికేయులు రాచేపల్లి శ్రీనివాసులు, శివ ప్రసాద్, రమణ రెడ్డి, అబ్రహం,సూరి,పీటర్ విజయ్, మధు,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ డీఈఈ మధుసూదరెడ్డికి
# ఆత్మీయ వీడ్కోలు

**అనంతపురం డిసెంబర్ 31 సూర్య న్యూస్** గృహ నిర్మాణ శాఖ అనంతపురం అర్బన్ డీఈగ పని చేసి రిటైర్డ్ అయిన మధుసూదనరెడ్డి ఆత్మీయ వీడ్కోలు సభ ఆ శాఖ జిల్లా



కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి హౌసింగ్ పీడీ శైలజ అధ్యక్షత వహించారు. విధి నిర్వహణలో డీఈఈ మధుసూదన్ రెడ్డి చేసిన సేవలను పీడీ కొనియాడారు. క్రమశిక్షణ, అంకితభావం, చిత్తశుద్ధితో సేవలందించి జూనియర్లందరికీ ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో ఎంతో మందికి ఆయన ఒక గైడ్ లా వ్యవహరించి, జీవితాన్ని నిలబెట్టారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్న తనకిచ్చిన లక్ష్య సాధనలో అందరి కంటే ముందుండేవారని పలువురు వక్తలు తెలిపారు. అనంతరం శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. డీఈఈ మధు, వారి కుటుంబ సభ్యులు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, హాయిగా శేష జీవితం పరోపూర్ణం చేసుకోవాలని వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేనేజర్ ఖాసీం, అసిస్టెంట్ మేనేజర్ అల్తాఫ్, హెడ్ క్వార్టర్ డీఈ లక్ష్మీనారాయణమ్మ, రాప్తాడు డీఈ శ్రీమన్నారాయణ, కళ్యాణదుర్గం ఇంచార్జ్ డీఈ విజయభాస్కర్, ఉరవకొండ ఇంచార్జ్ డీఈ హనుమప్ప, తాడిపత్రి ఇంచార్జ్ డీఈ షాషావలి, శింగనమల ఇంచార్జ్ డీఈ రామ్మూర్తి, గుంతకల్లు ఇంచార్జ్ డీఈ వెంకటేశ్వర్లు, రాయదుర్గం డీఈ రంగస్వామి, అనంతపురం అర్బన్ ఏఈ శివారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కరణం భవాని, జిల్లాలోని అన్ని మండలాల హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర
# శుభాకాంక్షలు - ప్రత్తిపాటి



**చిలకలూరిపేట డిసెంబర్ 31సూర్య న్యూస్** 2024లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలతో, సరికొత్త ఆలోచనలతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నిజం చేసే దిశగా అడుగులేస్తోంది. కేవలం 200 రోజుల్లోనే సంచలనాత్మక నిర్ణయాలతో అద్భుతాలు చేసింది. అమరావతి, పోలవరం రెండు కళ్లుగా అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుండటం అభినందనీయం. 2024కు వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరం 2025లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు, నా అభిమానులకు, హృదయ పూర్వక నూతన ఆంగ్ల సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల నాయకత్వంలో, మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్నిరంగాల్లో కొత్త పుంతలు తొక్కాలని, ప్రపంచం గర్వించేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. కొత్త ఏడాదిలో రైతులు, మహిళలు, వ్యాపారులు సహా అన్నివర్గాల వారికి మంచి జరగాలని, తలపెట్టే పనులు విజయం చేకూరి, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అభిలషిస్తున్నాను.

## నియోజకవర్గం ప్రజలకు...
# నూతన సంవత్సర శుభాకాంక్షలు


**లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్**



**హిందూపురం డిసెంబర్ 31సూర్య న్యూస్** హిందూపురంనియోజకవర్గం ప్రజల కు లేపాక్షి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యంగా దివ్యంగులకు దైవ దర్శనం చేయించి సహకారం అందించుటకు కార్యకర్తలు ఉన్నారు. అదే విదంగా హెల్త్ చెకప్ కోసం వచ్చే వారికి చేయూత నిస్తామని రామానందన్ తెలిపారు. నూతన సంవత్సరం సందర్బంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. లేపాక్షి దుర్గా దేవి చల్లని ఆశీస్సులు ఉంటాయని ఆ దేవదేవుడైనా సర్వేశ్వరుడు అన్ని విధాలా అందరికి మేలు చేయాలని లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ శుభాకాంక్షలు తెలిపారు.

## తెల్లరకనే పెన్షనర్ల జాతర..టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజి

**హిందూపురం డిసెంబర్ 31 సూర్య న్యూస్** : ఒక రోజు ముందుగానే సూర్యుడు తూర్పున ఉదయంచకనే మొదలైన పెన్షన్ల జాతర మొదలయిందని, కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెన్షన్లను ఒకటో తారీఖున ఉదయమే అందిస్తోంది. ఒకటో తారీఖున సెలవు ఉంటే ఒక రోజు ముందుగానే అందిస్తోంది కూటమి ప్రభుత్వం. కొల్లకుంట లో కూడ ఉదయమే పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శేఖర్, 1వ వార్డు అధ్యక్షులు అనిల్ కుమార్,సురేష్,మాజీ డీలర్ రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం గర్భిణీ స్త్రీలకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలి

### తీవ్రమైన తక్కువ బరువు ఉన్న 4118 పిల్లలను రానున్న 2, 3 నెలలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దండి

### బాల్యవివాహాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబర్ 31సూర్య న్యూస్** : 100 శాతం గర్భిణీ స్త్రీలకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అంశాల పై మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులతో ఆ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అనుబంధ పోషకాహారాన్ని అందిస్తున్న వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో అప్డేట్ చేయడం లేదనే విషయం గమనించి, ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించి ఆన్లైన్ పోర్టల్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..అప్డేట్ చేయని వారి వివరాలను తనకు ప్రతి నెల సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆన్లైన్లో అప్డేట్ చేసినప్పుడే అది ఖచ్చితమైన సమాచారంగా భావించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో తక్కువ బరువు ఉన్న పిల్లల శాతం ఎక్కువగా ఉందని, ఈ శాతాన్ని తగ్గించి పిల్లలను సాధారణ స్థితికి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు ..ప్రతి ఇంటికి వెళ్లి తక్కువ బరువు, అత్యంత తక్కువ బరువు ఉన్నటువంటి పిల్లల వివరాలను తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు... ఎందుకు తక్కువ బరువు వున్నారు? బాలామృతం తీసుకుంటున్నారా ? అని అంగన్వాడి వర్కర్లు వారి తల్లితండ్రులను అడిగి తెలుసుకోవాలన్నారు.. ఎన్ని నెలలకు, ఎన్ని సంవత్సరాలకు ప్రామాణిక బరువు ఎంత ఉండాలి? ఎంత బరువు కంటే తక్కువగా ఉంటే తక్కువ బరువుగా నిర్ధారిస్తున్నారని అని కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.. వారి నుండి సరైన సమాధానం





రాకపోవడంతో కనీసం ఇవి కూడా తెలియకుంటే ఎలా అని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. అంగన్వాడి వర్కర్ లతో సమావేశం నిర్వహించి వచ్చే సమావేశం నాటికి తక్కువ బరువు ఉన్న 4118 పిల్లలందరూ సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూపర్వైజర్ లను ఆదేశించారు...గత నెలలో ఎంతమంది తక్కువ బరువు ఉన్న పిల్లలు ఉన్నారు ? ఈ నెలలో ఎంతమంది ఉన్నారు ? ఏదైనా పురోగతి ఉందా? లేదా? అనే వివరాలు తెలియచేస్తూ సూపర్వైజర్ వారీగా నివేదిక పెట్టాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.పిల్లలకి ఎత్తు, బరువు కొలతలు ఏ విధంగా చేయాలనే అంశం పై కొంతమంది అంగన్వాడి వర్కర్ లకు అవగాహన లేక తప్పుగా కొలుస్తున్నారని సిడిపిఓ లు, సూపర్వైజర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, ఈ అంశం పై ఒక వీడియో రూపొందించి ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించి అంగన్వాడి వర్కర్ లకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.దేవనకొండ మండలం తెర్నేకల్ క్లస్టర్ లో తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్న పిల్లల సంఖ్య కూడా తెలియకుండా ఉండడం ఏంటని కలెక్టర్ తెర్నేకల్ క్లస్టర్ సూపర్వైజర్ ను ప్రశ్నించారు?? కనీసం డేటా కూడా తెలియకుండా ఏ విధంగా పని చేస్తారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు... సంబంధిత సూపర్వైజర్ కి షో కాజ్ నోటీసు ఇవ్వడంతో పాటు డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.జిల్లాలో 920 టీనేజ్ ప్రెగ్నెన్సీ లు రిజిస్టర్ చేశారని అందులో ఎక్కువగా ఎమ్మిగనూరు 198, మంత్రాలయం 192, ఆదోని 106 ఉన్నాయని, కారణాలు ఏంటి అని కలెక్టర్ ఆరా తీశారు.. వలసలకు వెళ్లి కర్ణాటక లో పెళ్ళిళ్ళు చేసుకొని ఇక్కడికి రావడం ద్వారా ప్రెగ్నెన్సీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తుందని, అందుకే ఎక్కువ కేసులు నమోదయ్యాయని కలెక్టర్ కి వివరించారు.. 920 టీనేజ్ ప్రెగ్నెన్సీ లకు సంబంధించిన డేటా లో భార్య ఏ రాష్ట్రం నుండి, భర్త ఏ రాష్ట్రం నుండి, పెళ్లి ఎక్కడ జరిగింది, డేట్ ఆఫ్ బర్త్ తదితర వివరాలన్నింటిని సేకరించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి నీ ఆదేశించారు.. బాల్య వివాహాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంగన్వాడి అధికారులను ఆదేశించారు... వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని బాల్య వివాహాలకు సంబంధించి సమాచారం వచ్చిన వెంటనే గ్రూప్ లో పోస్ట్ చేయడంతో పాటు పోలీస్ లకు సమాచారం ఇచ్చి తహసిల్దార్ తో కో ఆర్డినేట్ చేసుకొని బాల్య వివాహాలను ఆపాలని కలెక్టర్ ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాలలో ఉన్నటువంటి 0–6 ఏళ్ల పిల్లల ఆధార్ ఎన్రోల్మెంట్ లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడిపిఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై
# డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల డిసెంబర్ 31 సూర్య న్యూస్** జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ముఖ్య కూడలి ప్రదేశాలు, ప్రధాన కార్యాలయాల్లో



ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ డీఎంహెఓ డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరూళ్ళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ జిలాని, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత 21 రోజుల వ్యవధిలోపు డెలివరీ అయిన ఆసుపత్రిలోనే మెడికల్ ఆఫీసర్ నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని పొందవచ్చే అంశాన్ని ప్రజలందరికీ తెలిసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా తల్లి పేరును రిజిస్టర్ లో నమోదు చేయించుకుని సంవత్సరంలోగా పుట్టిన సర్టిఫికెట్ ను సంబంధిత ఆసుపత్రి నుండి పొందే అవకాశాన్ని కూడా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండడంతో పాటు సచివాలయాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే మరణిస్తారో ఆయా ప్రదేశం నుండే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మరణాల నమోదు రిజిస్టర్ కూడా స్మశానవాటికల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం చేయకుండా నిర్ణీత వ్యవధిలోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# సత్తా చాటిన శ్రీ శ్రీ చైతన్య విద్యార్థులు

**పామిడి డిసెంబర్ 31 సూర్య న్యూస్** పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు గత ఆదివారం స్టూడెంట్ ఒలంపిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్టూడెంట్స్ ఒలంపిక్ డిస్టిక్ గేమ్స్



నిర్వహించడం జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్ నందు పామిడి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అండర్ 17 పురుషుల విభాగంలో క్రికెట్ నందు విన్నర్ గాను మరియు కబడ్డీ నందు రన్నర్ గాను నిలవడం జరిగింది. పాఠశాల సిఈఓ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మరియు మానసిక దృఢత్వం కోసం స్పోర్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని కావున ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడను ఎంచుకొని చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు. డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రాణిస్తూ ఉండడం ఎంతో గర్వించదగిన విషయమని అని అన్నారు అలాగే పిఈటీ అపర్ణ మరియు విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల/ఆత్మకూరు డిసెంబర్31 సూర్య న్యూస్** : ఈనెల 7, 8, 9 తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరిగే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమంలో ఎలాంటి లోపాలు లేకుండా



పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి %చీవీణ% ఫరూక్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణం శ్రీశైలం రోడ్ లో తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ ఏర్పాట్ల పనులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా ఏర్పాట్లకు కోసం ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలను విడుదల చేసిందని, జనవరి 7 ,8 ,9 తేదీలలో జరగబోయే ఇజ్ తేమా కార్యక్రమానికి రాయలసీమలోని ఆరు జిల్లాల నుండి వచ్చే రెండు లక్షల మందికి ఏర్పాటు చేసే సదుపాయాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులు, ఇజ్ కమిటీ సభ్యులను మంత్రి సూచించారు. ముస్లింలతో పాటు క్రిస్టియన్ సోదరుల క్రిస్మస్ పండుగ సందర్భంగా ఐటీ కార్యక్రమాలకు ప్రభుత్వం కోటి రూపాయలను కేటాయించి ప్రతి జిల్లాలో వేడుకలను అధికారికంగా నిర్వహించి పాస్టర్లను, ప్రతిభగల క్రిస్టియన్ సోదరులను ఘనంగా సన్మానించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో మస్జీద్ ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు గౌరవ వేతనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాదిఖానాలు, ఖబరిస్తాన్ ల ప్రహరీ గోడల నిర్మాణాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. 2019లో నిర్వహించిన అంతర్జాతీయ తబ్లీగ్ ఇస్తేమాకు ప్రభుత్వం 10 కోట్ల రూపాయలను కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమానికి అధికారులు, ఇజ్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమాచార వ్యవస్థ లోపం లేకుండా ఇజ్ కమిటీ సభ్యులు కోరిన మేరకు వాకీ టాకీ సెట్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు జిల్లాల నుండి వచ్చే దాదాపు రెండు లక్షల మందికి అవసరం అయ్యే టాయిలెట్లు, పారిశుద్ధ్యం, త్రాగునీటి వసతి, ఆహార పదార్థాలు పంపిణీ తదితర అన్ని ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇజ్ తేమా కార్యక్రమంలో వైద్య శిబిరాల ఏర్పాట్లు, బార్కేడింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని పంచాయతీరాజ్, డిఎంహెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 10 లక్షల చదరపు అడుగుల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇజ్ తేమా కార్యక్రమానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు.

# శంభునికాపులను దళితుల జాబితాలో చేర్చడం అన్యాయం

**దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి**

**కావలి డిసెంబర్ 31 సూర్య న్యూస్** శంభునికాపులను దళితుల జాబితాలో చేర్చడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. మంగళవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించి ఆర్డిఓకి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ఎస్సి కులాల జాబితాను సచివాయాల్లో , రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రదర్శించాలని తెలియచేయగా తీర ప్రాంత గ్రామాల సచివాలయాల్లో శంభుని కాపులను (శంభునిరెడ్లు ) వారిని ఎస్సి జాబితాలో చేర్చి నోటీస్ బోర్డులో వేయడం అన్యాయం అన్నారు. తీర ప్రాంత గ్రామాలలో ఎస్సి జాబితా కన్నా 75శాతం వీరి పేర్లే జాబితాలో ఉన్నాయన్నారు. 15 సంవత్సరాల క్రితం



వీరిని జాబితా నుండి తొలగించి వారి సర్టిఫికేట్లను రద్దు చేసారన్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎవరో నాయకుడు చెప్పారని తీర ప్రాంత గ్రామాల్కెన కావలి నుండి మైపాడు వరకు శంభుని కాపులను ఎస్సి జాబితాలో చేర్చినట్లు సచివాలయాల్లో బోర్డులు పెట్టారని తెలిపారు. వారు తెచ్చుకొన్న సర్టిఫికేట్లు ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించడం వలన రెండు కులాల మధ్య తగాదా పెడుతున్నారని తెలిపారు. ఈవిధంగా జాబితా తయారు చేసి రెండు కులాల మధ్య తగాదా పెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి వెనుక కుట్ర ఉందని తెలిపారు. సోమవారం ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, సిహెచ్ వెంకట రత్నం, బాబు, రాధా కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 01 జనవరి, 2025

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**టీడీపీ ఫ్లోర్ లీడర్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు**

**నరసరావుపేట డిసెంబర్ 31సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రజలందరికీ టిడిపి ఫ్లోర్ లీడర్ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు నూతన సంవత్సర శు



భాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టాలని, సంక్షేమం తో ప్రజలంతా సుభిక్షంగా ఉం దాలని ఆకాంక్షించారు. రైతన్నల కు అధిక దిగుబడులు, వ్యాపా రస్తులు, విద్యార్థులకు, యువత కు ఇలా అన్ని వర్గాల వారికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, యువత కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని రాణించాలన్నారు. పల్నాడులో రోడ్లు, రహదారులు, నీటి వనరులు, కళాశాలలు, స్కూల్స్, ప్రాజెక్టులు ఈ కొత్త ఏడాదిలో పూర్తియ్యి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని, ప్రజలకు తోడుగా నిలుస్తాం అని అన్నారు.

## నూతన సంవత్సరంలో నూతన అధ్యాయానికి

# శ్రీకారం చుడదాం

**జనసైనికులకు, విరమహిళలకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట డిసెంబర్ 31సూర్య న్యూస్ :** కొంగొత్త ఆశలు.. ఆశయాలు.. లక్ష్యాలతో కొత్త ఏడాదిలో అడుగుపెడుతున్న వేళ మరో నూతన అధ్యాయానికి శ్రీకారం



చుడదామని.. 2024 విజయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేద్దామని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన నాయకులకు, జనసైనికులకు, విరమహిళలకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం.అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని,సరికొత్త విజయాలను అందించాలని, ప్రతి ఒక్కరూ సంతోషంతో గడపాలని, ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని పంచాలని బాలాజి ఆకాంక్షించారు. కార్యకర్త పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలోచనలు, ఆశయాలను ప్రజల్లో తీసుకువెళ్లటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంసిద్ధం కావాలని కోరారు.

**ప్రజలకు కొత్త ఏడాది ప్రగతి కానుక...** 2024 ఏడాది మాత్రం అందరికీ ప్రత్యేకమని, ఐదేళ్ల జగన్ అరాచక పాలన నుంచి జనానికి విముక్తి కల్పించిందని, ఐకమత్యంతో ఓటర్ల ముందుకొచ్చిన కూటమికి అఖండ విజయాన్ని అందించిందని పేర్కొన్నారు. ప్రజలిచ్చిన ఘనమైన తీర్పుకు అనుగుణంగానే పాలనలో కూటమి సర్కారు మార్పును చూపుతోందని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధితులకు బాసటగా నిలుస్తోంది. 2024 సంవత్సరం అందించిన తీపి ఫలాలను నూతన సంవత్సరంలో అన్ని వర్గాలకు అందించేలా పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తోందని వెల్లడించారు. చరిత్ర ఎరుగని ఓట్ల ఆధిక్యాలతో పట్టాభిషేకం చేసి తమను నెత్తిన పెట్టుకున్న ప్రజలకు కొత్త ఏడాది ప్రగతి కానుక ఇస్తామంటూ కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిందన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్న

# పేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 31సూర్య న్యూస్** మాజీ మంత్రి వర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద ప్రతీ సంవత్సరం నూతన సంవత్సర వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతున్నది. అయితే ఇటీవల కొద్ది కాలం క్రితం ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ మృతి చెందిన నేపథ్యంలో, ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద ఈ సంవత్సరం నిర్వహించాల్సిన నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్ణయించడం జరిగింది. కాబట్టి ప్రత్తిపాటి పుల్లారావు గారి నివాసం వద్ద ఎటువంటి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుటలేదు.నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు ఈ విషయాన్ని తెలియపరచడమైనది.

## మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

# తెలియజేసిన సర్పంచ్ సువర్ణ అశ్వత్ రెడ్డి



**గోరంట్ల డిసెంబర్ 31 సూర్య న్యూస్** మండలము లో మీడియా మిత్రులకు తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి మల సముద్రం సర్పంచ్ సువర్ణ అశ్వత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంచిపెట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జిల్లా ప్రజలకి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకి

# నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

**తూర్పుగోదావరి కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 31: సూర్య న్యూస్:** నూతన సంవత్సర దినోత్సవాన్ని, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకి, ప్రజా



ప్రతినిధులకు, అధికారులకి, అనధికారులకు మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుభాకాంక్షలు తెలియ చేశారు.ఈ సందర్భంగా కలెక్టరు తన సందేశంలో నూతన సంవత్సర వేళ అందరి కుటుంబాల్లో సంతోషాలు వెల్లి విరవాలని, ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ చేస్తూ న్నట్లు పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సర వేళ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని6, మార్చి నెలలో రాసే పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని అభిలాష వ్యక్తం చేశారు. విద్యార్థులు భవిత, భవిష్యత్తుని చక్కగా ఉండాలనీ ప్రభుత్వం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు, వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో మంచి పౌరులుగా, వ్యక్తులుగా ఎదగాలనీ , ఆమేరకు తమ వంతుగా కృషీ చెయ్యాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఎం రావిలంక గ్రామంలో తాటాకిల్లు అగ్నికి ఆహుతి

**6 లక్షలు విలువ గల ఆస్తి నష్ట ...పరామర్శించి తెలుగు తమ్ముళ్లు తో ఆర్థిక సాయం**

**తూర్పుగోదావరి /దేవీపట్నం డిసెంబర్ 31 సూర్య న్యూస్:** దేవీపట్నం మండలంలో ఎం రావిలంక గ్రామంలో తిప్పన







కన్నయమ్మ ,(ట్రెలర్)ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అవడంతో నిలువు నీడ లేకుండా ఉన్న నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం మరియు బియ్యం పంపిణీ చేసిన దేవిపట్నం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. మాజీ మండల అధ్యక్షులు తెలం గంగాధర్ రావు, ముంద్రు మధుసూదన్ రావు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జి మాగాపు బాబురావు, రాష్ట్రీయ సీసీఎల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ల చంటిబాబు,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ, కేశవరపు చంద్రకుమార్ (పండు) నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్),నీటి సంఘం అధ్యక్షుడు కీర్తి గంగాధర్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ కంది కొండ గౌరిశ్వరి ఎస్సీ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ పిరుగాని ఏసుబాబు, సోదే అబ్బు మాజీ సర్పంచ్,చవలం రమణమ్మ కలుం లక్ష్మి, రాచ శ్రీనివాస్ రెడ్డి, దబ్బా నాని తదితరులు పాల్గొన్నారు.

## కొల్లకుంట్ల లో అయ్యప్ప స్వామి

# పూలపల్లకి మహెూత్సవ



**హిందూపురం డిసెంబర్ 31సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని కొల్లకుంట గ్రామం నందు మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ అయ్యప్ప స్వామి వారి పూల పల్లకి మహెూత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయ్యప్ప భక్తులు భజనలు చేస్తూ స్వామి వారిని గ్రామంలో పూల పల్లకి పై ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శేఖర్, అనిల్ కుమార్, కృష్ణమూర్తి, నాగరాజు గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## చిన్న గొట్టిగల్లు మండలం. కూటమి ప్రభుత్వ నాయకులకు అధికారులకు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి**

**మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**చిన్న గొట్టిగలు డిసెంబర్ 31 సూర్య న్యూస్** చిన్నగొట్టిగల్లు మండల కూటమి నాయకులకు మరియు ప్రభుత్వ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మండల



పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయి డుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూమంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ పెన్షన్ పై ఆధారపడిన జీవనం సాగిస్తున్న వృద్ధులు వికలాంగులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు వారికి పెన్షన్స్ఒకరోజు ముందుగా నూతన సంవత్సరం సందర్భంగా లబ్దదారులకు ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా నారా చంద్రబాబు నాయుడు చెప్పినటువంటి వాగ్దానాలను గత ప్రభుత్వంలో జరిగిన యుద్ధంశాన్ని సరిదిద్దుతూ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటూ ఇచ్చిన హామీల అమలు చేస్తారని తెలిపారు. అంతేకాకుండా అన్ని వర్గాల వారికి సుభిక్షమైన పాలనను ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు

# రెండు నెలల పొడిగింపు



**నంద్యాల డిసెంబర్ 31సూర్య న్యూస్ :** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల (గుర్తింపు కార్డు) గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ఏడాది డిసెంబర్ 31వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగిసినందున మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు....

**హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్**

**హిందూపురం డిసెంబర్ 31సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.చిలమత్తూరు, లేపాక్షి మండలాల ప్రజలకు ముఖ్య విజప్తి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హద్దుమీరి ప్రవర్తిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హిందూపూర్ రూరల్ సర్కిల్ సీఐ జనార్ధన్ తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమిగూడటం నిషేధం. ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు.మద్యం సేవించి రోడ్లపై వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగ రాదు. డిసెంబర్ 31వ తేదీన రాత్రి టౌన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుంది అని హెచ్చరిక జా రిచేసారు మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.ద్విచక్ర వాహనాలకు సైలేన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హెూరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు, ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును. అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా హిందూపూర్ రూరల్ సీ ఐ జనార్దన్ విజప్తి చేశారు.

# చైన్ స్నాచర్ ఆరెస్ట్

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్31 సూర్యన్యూస్** ఇటీవల ఎక్కువగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ లపై మరియు దొంగతనాలపై దృష్టి సారించాలని నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అనుమానితులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో రూరల్ డిసిపి ఉమా మహేశ్వర రాజు సూచనలతో నందిగామ ఏసిపి ఏబిజి తిలక్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు వత్సవాయి పోలీస్ స్టేషన్ ఎస్సై ఉమామహేశ్వరరావు మరియు వారి సిబ్బందితో వత్సవాయి మండలం భీమవరం క్రాస్ రోడ్డు సమీపంలో వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు మంగళవారం ఒక వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించి అరెస్టు చేశారు.తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడకు చెందిన బర్మావత్తు నాగరాజు (36.)గా గుర్తించారు.నిందితుడు కోదాడలో డీజే నిర్వహిస్తుంటాడు, ఈ క్రమంలో అతను జల్సాలు మరియు చెడు వ్యసనాలు అలవాటు పడ్డాడు, వచ్చే డబ్బులు తన జల్సాలకు సరిపోక ఏ విధంగానైనా సులభంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒంటరిగా ఉన్న మహిళల మెడలోని బంగారు ఆభరణాలను లాక్కొని వెళ్లిపోవాలని నిర్ణయించుకొని తన గ్లామర్ బైక్ తో వారి ఊరి చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ఎక్కడైనా ఒంటరిగా పెద్ద వయసు మహిళలు కనబడితే అదును చూసుకొని వారి మెడలోని చైన్ లాక్కొని పారిపోతుంటాడు.ఈ విధంగా ఇతను జగ్గయ్యపేట పరిధిలో మూడు నేరాలు, నందిగామ పరిధిలో రెండు నేరాలు, తెలంగాణ రాష్ట్రంలో రెండు తెనాలిలో ఒక నేరం చేసినాడు. జగ్గయ్యపేట సిఐ శ్రీ పి వెంకటేశ్వర్లు,వత్సవాయి పోలీస్ స్టేషన్ ఎస్సై మరియు వారి సిబ్బందితో భీమవరం క్రాస్ రోడ్డు సమీపంలో వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు నిందితుడిని అదుపులో తీసుకొని విచారించి అతని వద్ద నుండి ఎనిమిది చైన్ స్నాచింగ్ కేసులలోని సుమారు 12 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు.. ఈ సందర్భంగా చైన్స్ స్నాచర్ ను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## సంతోషాల మధ్య ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు....

# నిర్వహించుకుందాం : అర్బన్ సీఐ రమేష్

**చిలకలూరిపేట డిసెంబర్ 31సూర్య న్యూస్** పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల మధ్య శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా జరుపుకోవాలని అర్బన్ సీఐ రమేష్ కోరారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ పట్టణ పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్



రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని సీఐ ప్రజలకు సూచించారు.2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.